

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA

TELUGU DAILY

నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 270 | ఎడిటర్ : బి. వెంకటేశం | గురువారం, జనవరి, 2, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


# మహాత్మా మన్నించండి..!

## తాగినమైకంలో గాంధీ విగ్రహం నోట్లో సిగరెట్టు పెట్టిన అల్లరి మూకలు
## న్యూ ఇయర్ వేడుకల్లో మహాత్మగాంధీ విగ్రహానికి అవమానం



వృత్తంలో మహాత్మాగాంధీ విగ్రహం నోట్లో బీడీ, సిగరెట్ ముక్కలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 1:** దేశమంతా2024 సంవత్సరాన్ని ముగించుకొని 2025వ ఆంగ్ల నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు పెద్ద మొత్తంలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా శాంతియుతంగాబాణాసంచాలు పేలుస్తూ కేక్ కటింగ్ చేసి 31-12-2024 అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఆంగ్ల నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆనంద డోలికల్లో ఉన్న సమయాన.. నిర్మల్ జిల్లా పట్టణానికి దాదాపు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న నీలాయిపేట గ్రామంలో అర్ధరాత్రి తాగిన మైకంలో అల్లరి మూకలు చేసిన చేష్టలు మహాత్మునిగా భావించే గాంధీజీ విగ్రహానికి అవమానం జరిగేలా కొంతమంది యువకులు ప్రవర్తించడం అది చూసిన గ్రామస్తులు వారించినప్పటికీ వెనకపోవడం అంత క్షణాల్లో గడిచిపోయింది. నిర్మల్ మండలం నీలాయిపేట గ్రామానికి చెందిన కొంతమంది నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొంటూ ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకుంటున్న సమయంలో పక్కనే ఉన్న అనంతపేట గ్రామానికి చెందిన 9 మంది యువకులు అర్ధరాత్రి వీరంగం సృష్టించారు. ప్రశాంతంగా నీలాయిపేట గ్రామానికి చెందిన యువకులు పిల్లలు బస్టాండ్ ప్రాంతంలో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు సంబరాలు జరుపుకుంటున్న సమయాన అనంతపేట గ్రామానికి చెందిన కొంతమంది యువకులు అక్కడికి వెళ్లి తాగిన మైకంలో వారితో గొడవ పడడమే కాకుండా అక్కడే ఉన్న గాంధీ విగ్రహం నోట్లో సిగరెట్ పెట్టారు. అనంతరం విగ్రహం పక్కనే ఉన్న మరికొన్ని జెండాలను సైతం ధ్వంసం చేయడమే కాకుండా ఇష్టారీతిన ప్రవర్తించడంతో ఇదంతా గమనించిన నీలాయిపేట గ్రామస్తులు వెంటనే నిర్మల్ పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని తమ గ్రామంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న యువకులు పక్క గ్రామానికి వెళ్లిమరి గొడవపడాల్సిన అవసరం ఏంటి అనే కోణంలో ఆరా తీశారు. తాగిన మైకంలోనే అక్కడికి వెళ్లినట్లు తెలిసింది అయినప్పటికీ అందరూ కలిసి ప్రశాంతంగా జరుపుకోవాలని వేడుకలను గొడవలతో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించిన 9 మంది అనంతపేట గ్రామానికి చెందిన యువకులను అదుపులోకి తీసుకుని జ్యూడిషియల్ రిమాండ్ కు తరలించినట్లు ఎస్పై లింబాద్రి తెలిపారు.

గాంధీ విగ్రహం నోట్లో బీడీ సిగరెట్టు వెలిగించి పెట్టడంతో పాటు ఇతర జెండాలను సైతం ధ్వంసం చేసిన అంశంలో భాగంగా ప్రస్తుతం 9 మందిని అందులో 1. రమణ, 2. అమర్నాథ్, 3.అనిల్, 4.అక్షయ్,5.వరుణ్, 6.సాయి తేజ,7.భీ మేష్, 8. నరేందర్ లను అదుపులోకి తీసుకొని వారిపై చట్టపరమైన కేసులను నమోదు చేసి జ్యుడీషియల్ రిమా ండ్కు పంపడం జరిగింది అన్నారు. న్యూ ఇయర్ వే డుకలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని పోలీసు ఉన్నతాధికారులు పదేపదే తెలియజేసినప్పటికీ కొంతమంది అల్లరి మూకలు ఇలాంటి చేష్టలు చేయడం వల్ల మహాత్ముల విగ్రహాలకి రక్షణ లేకుండా పోతుందని మరికొంతమంది అంటున్నారు. దేశానికి స్వాతంత్రం శాంతితోనే సాధ్యమని చెప్పిన మహాత్మా గాంధీ విగ్రహానికి ఇలాంటి ఘోరమైన అవమానం జరగడం పాదాకరమని పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు చట్టపరంగా కఠినమైన శిక్షలు విధించాలని నీలాయిపేట గ్రామస్తులు కోరినట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికీ ఒక భారతదేశ పౌరుడిగా ఉండి స్వేచ్ఛ స్వాతంత్ర వాయువులను పిలుస్తున్నామంటే ఆనాడు మహాత్ముడు చేసిన సేవలను మరిచిన వారవుతారని ఈ ఘటన చెబుతోంది.

## మేడ్చల్ ,శామీర్ పేటలకు
# మెట్రో పొడిగింపు..?

## హైదరాబాద్ నార్త్ సిటీ వాసులకు శుభవార్త..
## మెట్రో పొడిగింపుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్,జనవరి, 1, తెలంగాణ పత్రిక :** నూతన సంవత్సర కానుకగా మేడ్చల్, శామీర్ పేట్లకు మెట్రో పొడగించాలని నిర్ణయించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఇందుకు సంబంధించి డీపీఆర్ను సిద్ధం చేయవలసిందిగా సీఎం ఆదేశించినట్లు హెచ్ఏఎంఎల్ ఎండి ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. కాగా, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్రెడ్డితో ఈ రెండు కారిడార్లకు డీపీఆర్ తయారీ విషయంలో చర్చించి ముఖ్యమంత్రి ఈ కీలకమైన నిర్ణయం తీసుకున్నారు. ఆవివరాలను మీడియాకు వెల్లడించారు ఎన్వీఎస్ రెడ్డి. ప్యారడైజ్-మేడ్చల్(23 కిలోమీటర్లు), జేబీఎస్- శామీర్ పేట్ (22కిలోమీటర్లు) మెట్రో కారిడార్లకు డీపీఆర్ల తయారీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు.

మెట్రో రైల్ ఫేజ్-2 'బి'లో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించవలసిందిగా హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని సీఎం ఆదేశించారని తెలిపారు.కొత్త కారిడార్లో ప్యారడైజ్మెట్రో స్టేషన్నుండి తాడ్బన్డ్,బోయినపల్లి, సుచిత్ర సర్కిల్, కొంపల్లి,గుండ్లపోచం పల్లి, కండ్లకోయ,ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా మేడ్చల్కు దాదాపు 23 కిలోమీటర్ల ఉంటుంది.

అదే విధంగా జేబీఎస్ మెట్రో స్టేషన్ నుండి విక్రంపురి, కారానా, తిరుమలగిరి,లోతుకుంట, ఆల్వాల్,బొల్లారం,హకింపేట్, తూముకుంట,ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా శామీర్ పేట్కు 22 కిలోమీటర్ల పొడవునా ఈకారిడార్ విస్తరించి ఉంటుందని మెట్రో ఎండీ ముఖ్యమంత్రికి వివరించారు.



## రైతులకు కేంద్ర కేబినెట్
# గుడ్ న్యూస్
## డీఏపీపై సబ్సిడీ పెంపు

**న్యూఢిల్లీ,,జనవరి,01:** నూతన సంవత్సరంలో తొలిసారిగా సమావేశమైన ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్రైతులకు తీపి కబురుఅందించింది. కేబినెట్ నిర్ణయాలను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. డీఏపీ ఎరువుపై రైతులకు ఇచ్చే సబ్సిడీని మరింత పెంచాలని కేబినెట్ నిర్ణయించింది.డీఏపీపై అదనపు భారాన్ని కేంద్రమే భరించనుంది. ఇకపై ఒక50కిలోల డీఏపీ బస్తా రూ.1350కేలభ్యం కానుంది.

కేంద్రం తాజాగా తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా4కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. ఇందుకు రూ.3,850కోట్ల ప్రత్యేక ప్యాకేజీని పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది.అదే విధంగా పీఎం కిసాన్ సమ్మాన్ యోజన పథకంకింద అందించే మొత్తాన్ని ఇక మీదటరూ.6వేల నుంచి రూ.10వేలకు పెంచాలని నిర్ణయించింది. ఇందుకోసం రూ.కోట్లు విడుదు చేశారు. ఫసల్ బీమా యోజన పథకం పరిధి పెంచుతూ నిధిని రూ.69,515 కోట్లకు పెంచుతూ కేబినెట్ నిర్ణయించింది. 2025ను రైతు ఏడాది సంక్షేమ ఏడాదిగా నిర్ణయించినట్లుగా తెలిపారు.

# షాకిచ్చిన సర్కార్..
## 16 మంది ఉపాధ్యాయులను సర్వీస్ నుంచి తొలగింపు




**తెలంగాణ పత్రిక బ్యూరో: జనవరి01:** ఉపాధ్యాయులు అంటేనే సమాజంలో నానాటికి ప్రతిష్ట పాలవుతున్నారు. రోజు బడికి వెళ్లి పిల్లలకు విద్యాబుద్ధులుచెప్పాల్సిన ఉపాధ్యా యులు, అడ్డదారులు తొక్కుతున్నారు. కొందరు ఉపాధ్యా యులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో కొందరు ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యంగా, వ్యవహరిస్తున్నారు. ఒకరు కాదు ఇద్దరు కాదు,16 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరవుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాపరిధిలోని పలు పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాలలకు రాకుం డానేరాజభోగాలు అనుభవిస్తున్నారు. దీంతో విచారణ జరిపిన రాష్ట్ర విద్యాశాఖ చర్యలు చేపట్టింది.

ఈ నేపథ్యంలోనే స్కూల్ అసిస్టెంట్ గీతారాణి,ఎస్జీటీలు విజయలక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి, ఉమారాణి, ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్ హమీద్, స్వప్న, మాధవి, నవీన్ కుమార్, ఎం.ఉమాదేవి, క్రాంతి కిరణ్, జె.ఉమాదేవి, నర్సింహారావు, శైలజ, భాగ్యలక్ష్మి, కిరణ్ కుమారి 2005 నుంచి 2022వరకు అనధికారికంగా విధులకు గైర్హాజరయ్యారు.

దీనిపై సమాధానం ఇవ్వాలంటూ ఐదుదఫాలుగా వీరికి నోటీసులు ఇచ్చినా స్పందించలేదు. గైర్హాజరుపై సదరు ఉపాధ్యాయులు ఎలాంటి సమాధానం కూడా ఇవ్వలేదు. దీంతో విద్యాశాఖ అధికారులు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి.. 16మంది ఉపాధ్యాయులనుసర్వీస్ నుంచి తొలగించారు. విధులపట్ల నిర్లక్ష్యంగా ఉంటూ దీర్ఘకాలికంగా గైరాజరైన 16 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో సత్యనారాయణ తెలిపారు.

# పేరు మార్చుకున్న ఎలాన్ మస్క్





**తెలంగాణ పత్రిక బ్యూరో: జనవరి01:** ప్రపంచ సంపన్నుల్లో ఒకరైన ఎలాన్ మస్క్ సొంతసోషల్ మీడియా ప్లాట్ఫాం 'ఎక్స్' లోతన పేరు మార్చుకున్నారు. మస్క్ తన పేరును 'కెకియస్ మ్యాక్సిమస్'గా మార్చుకోవడం అనేక ఊహాగానాలకు తావిస్తోంది. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనల్డ్ ట్రంప్కు సన్నిహితుడైన మస్క్ 'ఎక్స్'లో తన కొత్త ప్రొఫైల్ ఫొటో పెట్టారు. దాంతో పాటు పేరును మార్చారు.ప్రొఫైల్ ఫొటోగా 'పెపెద ఫ్రాగ్' వాడారు. అమెరికాలో ఫార్ రైట్ గ్రూప్లుఈ మీమ్ వాడుతుంటారు. మస్క్ తీసుకున్న ఈ నిర్ణయం క్రిప్టోకరెన్సీ ప్రపంచంలో కదలిక తెచ్చింది. మస్క్ తన ప్రొఫైల్లో చేసిన మార్పుల తరువాత ఆయన ప్రొఫైల్ ఫొటోగా ఉంచిన క్యారక్టర్ పేరుతో ఉన్న ఓమీమ్ కాయిన్ ధర పెరిగింది. గతంలోనూ మస్క్ సోషల్ మీడియాలో తాను చేసిన వ్యాఖ్యలతో క్రిప్టో కరెన్సీల ధరలపై ప్రభావం చూపించారు.అయితే, ఇప్పుడు ఈ క్రిప్టో కాయిన్ విషయంలో మస్క్ జోక్యం ఏమైనా ఉందా అనేది ఇంకా స్పష్టం కాలేదు.కెకియస్ అంటే 'లాఫ్ అవుట్ లౌడ్' అని అర్థం వచ్చే లాటిన్ పదం 'కెక్'కు విస్తృత రూపం కావొచ్చున్న వాదన ఒకటి ఉంది. ప్రాచీన ఈజిప్ట్లో చీకటికి రాజుగా అభివర్ణించే ఓ రూపానికి పేరు కూడా కెక్. ఈ రూపం కూడా కప్పలాగే ఉంటుంది.ఇక మ్యాక్సిమస్ పదం విషయానికొస్తే గ్లాడియేటర్లో రసెల్ క్రో పేరు అదేనంటున్నారు కొందరు. ఆ సినిమాలో రసెల్ పేరు మ్యాక్సిమస్ డెసిమస్ మెరిడియస్.

## ఫార్ములా ఈ రేసు కేసులో
# పస లేదు : కేటీఆర్





**హైదరాబాద్,జనవరి,1,తెలంగాణ పత్రిక:** తనపై నమోదైన ఫార్ములా ఈ రేసు కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్ లో చిట్ చాట్లో మాట్లాడారు. ఫార్ములా ఈ రేసు కేసులో ఒక్క పైసా కూడా అవినీతి జరగలేదని పునరుద్ఘాటించారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ తప్పు అని..కేసులో పస లేదనిఅవినీతి లేనప్పుడు కేసు ఎక్కడిదని వ్యాఖ్యానించారు. కేసు వాదోపవాదాల్లో కోర్టులో జడ్జిఅడిగే ప్రశ్నలకు ఏజీ దగ్గర సమాధానం లేదన్నారు. ఫార్ములా ఈ రేసుకేసు ఓలొట్టపీసు కేసు అని ఎద్దేవా చేశారు. నన్నుఎలాగోలా జైలుకు పంపాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నా రని, అందులో భాగంగాఫార్ములా ఈరేసు కేసుతో ఆరో విఫలయత్నం చేశాడనికేటీఆర్ ఆరోపించారు. 600 కోట్లు సంగతి అటుంచితే..ఒక్క పైసా కూడా అవినీతి లేదన్నారు. రేసుకావాలని నేను నిర్ణయం తీసుకున్న..వద్దనేది రేవంత్ నిర్ణయమని ఇద్దరి నిర్ణయాలపై క్యాబినెట్లో చర్చజరగలేదనిగుర్తు చెప్పుకొచ్చారు.నాపై కేసు పెడితే రేవంత్ పై కూడా కేసు పెట్టాల న్నారు. నన్ను అరెస్టుచేస్తే సీఎంరేవంత్ రెడ్డిని కూడా అరెస్టు చేయాలన్నారు. రేవంత్ రెడ్డి ఒక ముఖ్యమంత్రినా? అని విమర్శించారు. ఈనెల 7న ఈడీ విచారణకు నేను హాజరయ్యే విషయమై మా న్యాయనిపుణులు నిర్ణయిస్తారన్నారు.

కేసీఆర్ ప్రజల్లోకి ఎప్పుడు రావాలో అప్పుడే వస్తారన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మె ల్యేలపై సంక్రాంతి తర్వాత సుప్రీం కోర్టుకు వెలుతామన్నారు. ఈసంవత్సరం ఉప ఎన్నికలు రావచ్చున్నారు.ఆర్ఆర్ఆర్ కాంట్రాక్టులలో 12 వేలకోట్ల అవినీతి జరుగబోంతుందన్నారు. బడాకాంట్రాక్టర్ల నుంచి కాంగ్రెస్ నాయకులు వేల కోట్లు వసూలు చేసి ఢిల్లీకి పంపుతున్నారనికటీఆర్ ఆరోపించారు.

రైతుభరోసాకొందరికే ఇచ్చే ప్రయత్నం జరుగుతుందని, రైతులకు సెల్ఫ్ డిక్లరేషన్ ఎందుకని, బ్యాంకులను ముంచేటోళ్ళకే సెల్ఫ్ డిక్లరేషన్ లేదని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకి అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య

**అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు**
**రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ**
**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**




**కోదాడ – ప్రతినిధి, జనవరి 1, ( తెలంగాణ పత్రిక )**పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకి అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించటం ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం కోదాడలోని ముస్లిం మైనార్టీ బాలికల పాఠశాలను కోదాడ శాసన సభ్యురాలు నల్లమాద పద్మావతి రెడ్డి, రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి లతో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలలో వాస్తవ పరిస్థితులు తెలుసుకునేందుకు ఇక్కడికి రావటం జరిగిందని సమాజంలో విద్య ద్వారానే గుర్తింపు వస్తుంది కాబట్టి మా ప్రజా ప్రభుత్వం విద్య పై ప్రత్యేక శ్రద్ధ పెట్టినాము అని ప్రతి నియోజకవర్గంలో రు 200–300 కోట్ల అంతర్జాతీయ స్థాయిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని, స్కిల్ యూనివర్సిటీతో పాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్ర అక్షరాస్యత 100 శాతానికి చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. మా ప్రభుత్వంలో సాంఘిక న్యాయం చేకూర్చేందుకు అన్ని వర్గాలకు లబ్ది చేకూర్చుతున్నామని తెలిపారు. ఈ నూతన సంవత్సరం విద్యార్థులతో జరుపుకోవటం చాలా ఆనందంగా ఉందని, గత రాత్రి హుజూర్ నగర్ ఎస్ సి సంక్షేమ బాలుర పాఠశాల విద్యార్థులతో భోజనం చేసానని, ఉదయం హుజూర్ నగర్ సబ్ జైలు ఖైదీలను కలిసి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నానన్ని అలాగే మధ్యాహ్నం మైనారిటీ బాలికల పాఠశాలకి వచ్చి విద్యార్థులతో ముఖాముఖీ అవుతు భోజనం చేయటం చాలా ఆనందంగా ఉందని మంత్రి తెలిపారు. రాష్టంలోని ఎస్ సి, ఎస్టీ, బిసి, మైనార్టీ లకి చెందిన 6 లక్షల మంది విద్యార్థుల సంక్షేమం కొరకు వారిలో విద్య ప్రమాణాలు, పోషకాలు పెంచేందుకు ప్రభుత్వం పై 600 కోట్ల భారం పడిన 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు.రేపటి దేశ భవిష్యత్ నేటి విద్యార్థులపైననే ఆధారపడి ఉంటుంది కాబట్టి వారికి నాణ్యమైన విద్య అందించి తెలంగాణ విద్యార్థులకి ప్రపంచంలో గుర్తింపు తెచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ మందికి లబ్ది చేకూర్చేలా త్వరలో అందరికి సన్న బియ్యం అందించేందుకు కృషి చేస్తున్నామని, పాఠశాలలకి పౌర సరఫరాల శాఖ ద్వారా సప్లై చేసిన బియ్యం నాణ్యత బాగుందని తెలిపారు. గుడిబండకి చెందిన పదవ తరగతి విద్యార్థిని ఆయేష సిద్దిక మాట్లాడుతూ ఈ పాఠశాలలో నేను ఐదవ తరగతిలో చేరినానని అప్పుడు ఉన్న చదువు, ఆహారం లో నాణ్యత కంటే ఇప్పుడు చాలా బాగుందని, ఉపాధ్యాయులు మా మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివిస్తున్నారని తెలిపారు. అలాగె పదవ తరగతి కి చెందిన విద్యార్థిని మైతిన్ మాట్లాడుతూ డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచి నాణ్యమైన భోజనం అందించటంతో మాకు ఆరోగ్యం బాగుండి మంచిగా చదువుకుంటున్నాం అని మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచినందుకు మంత్రి కి ధన్యవాదములు తెలిపారు. రాత్రి పాఠశాల లోకి దోమలు రాకుండా మెస్ డోర్లు, ఐ ఐ టి, నీట్ లాంటి పరీక్షలకి సిద్ధం అయ్యేందుకు పుస్తకాలు, మినరల్ వాటర్ కొరకు ఆర్వో ప్లాంట్, డిజిటల్ క్లాస్ లకి ప్రొజెక్టర్ కావాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు మంత్రి దృష్టి తీసుకొని రాగా మెస్ డోర్లకి 2 లక్షలు, ఆర్వో ప్లాంట్ కి 2 లక్షలు, ఐ ఐ టి నీట్ పరీక్షలకి బుక్స్,ప్రొజెక్టర్ మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. తదుపరి కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి మాట్లాడుతూ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఈ పాఠశాలలో విద్యార్థులు ఐదవ తరగతి నుండి ఇంటర్ వరకు అందరు ఇంగ్లిష్ లో మాట్లాడటం చాలా సంతోషం అని అలాగే టీచర్స్ కూడా రాత్రి 9 వరకు ఉండి ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులపై శ్రద్ద తీసుకోవటం చాలా అభినందనీయం అని ఇంటర్, పదవ తరగతిలలో నూరు ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. తదుపరి రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి నూతన సంవత్సరం విద్యార్థులతో జరుపుకోవటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ పాఠశాలని ఇంటర్ నుండి డిగ్రీ వరకు అప్ గ్రేడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆర్డిఓ సూర్యనారాయణ, జిల్లా మైనార్టీ అధికారి జగదీశ్వర్ రెడ్డి, తహసీల్దార్ వాజీద్, ఎం ఈ ఓ సలీం షరీఫ్, ప్రిన్సిపల్ మాధురి శర్మ, ఆర్ ఐ రాజేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అనాధాశ్రమంలో ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు

**- కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన**
**- సామాజిక కార్యకర్త అంబాల రజనీకాంత్**




హుజురాబాద్ జనవరి 01 (తెలంగాణ పత్రిక)కరీంనగర్ జిల్లా, జమ్మికుంట పట్టణంలోని కొత్తపెల్లి లో 2025 నూతన సంవత్సరం సందర్భంగా...సామాజిక కార్యకర్త, ఫెర్టిలైజర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షుడు అంబాల రజనీకాంత్ ఆధ్వర్యంలో,ఫెర్టిలైజర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్,అలాగే అగ్రికల్చర్ ఫర్టిలైజర్ సభ్యులతో తన మిత్రులతో కలిసి బుదవారం స్పందన పిల్లల అనాధాశ్రమంలో పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.అనంతరం పిల్లలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, ఫ్రూట్స్ అందజేసి, ఈ సందర్భంగా అంబాల రజనీకాంత్ పిల్లలను ఉద్దేశించి పిల్లలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉంటూ మంచిగా చదువుకోవాలని మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలు పిల్లలతో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తపరిచారు ,ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల ఫర్టిలైజర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోపాల్ రావు,జక్కే బాలరాజు, వంతడుపుల ప్రశాంత్,ఆకారపు చిరంజీవి, మహంకాళి శివ, దొడ్డె రాజు, మ్యాడగని సురేష్, శ్రీకాంత్, అనిల్ , మిడిదొడ్డి సాయిరాం, రాకేష్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలి

**-పులిమేడు ఆశ్రమ స్వాములునూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ**
**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**







**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 01:**మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో గల పులిమెడు ఆశ్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్థానిక కౌన్సిలర్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచురించిన 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం 20వ వార్డు కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక 20వ వార్డు ప్రజలు అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు సిరిసంపదలతో తులతూగాలని తిరుపతిలో పూజలు చేయించి తెచ్చినటువంటి లడ్డు ప్రసాదాన్ని వార్డులోని గడపగడపకు అందజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని రెడ్డికాలనిలో ఇంటింటికీ క్యాలండర్..తిరుపతి లడ్డులు పంపిణీ చేస్తామని వారన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 41 రోజులపాటు అయ్యప్ప దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములు ఎంతో ఆధ్యాత్మికంగా పూజలు భజనలు నిర్వహించడం జరుగుతుందని ఈ పులిమేడు ఆశ్రమ స్వాములు ప్రతినిత్యము మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అయ్యప్ప పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని వీరు ఒక పూజా కార్యక్రమాల్ని కాకుండా ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారని అయ్యప్ప దీక్షలో యాత్రకు బయలుదేరినప్పుడు వివిధ పుణ్యక్షేత్రాల్లో చీరల పంపిణీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం వీరి ప్రత్యేకత అని అదేవిధంగా ప్రతి ఒక్కరూ తమకు తోచినంతగా వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ నియోజకవర్గ ప్రజలకు ఆదర్శంగా ఉండాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో స్వాములు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

**- జర్నలిస్టులు నూతన వరవడిని కొనసాగించాలి**
**- టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి**
**- కేక్ కట్ చేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి/ ఖమ్మంఖమ్మం జనవరి 1,** కొత్త సంవత్సరంలో జర్నలిస్టులు నూతన వరవడిని కొనసాగించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. నూతన సంవత్సరం –2025 ను పురస్కరించుకొని ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు కేక్ కట్ చేసి జర్నలిస్టులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి పాల్గొని మాట్లాడారు. జర్నలిజంలో నూతన వరవడిని సృష్టిస్తూ ప్రజల మన్ననలను పొందాలని అన్నారు. ఈ కొత్త సంవత్సరంలో జర్నలిస్టులు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం వాయిస్ ఆఫ్ వర్డ్స్ స్టాఫ్ రిపోర్టర్ అర్వపల్లి నగేష్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీపాషా, శ్రీధర్ శర్మ, నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ సెక్రెటరీ కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, వంగూరి ఈశ్వరి, అంతోటి శ్రీనివాస్, మెట్రో శీలం వెంకటేశ్వరరెడ్డి, పొన్నెబోయిన పానకాలరావు, తోపాటు మరి కొంతమంది జర్నలిస్టులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

**- మహా ర్యాలీ తో వెళ్లి ఇందిరా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన సమగ్ర శిక్ష ఉద్యోగులు**






**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 1:**కామారెడ్డి జిల్లాలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె బుధవారం నాటికి 23వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో భాగంగా మున్సిపల్ ఆఫీస్ వద్ద ఉన్న శిబిరం నుంచి ఇందిరా గాంధీ చౌక్ వరకు ర్యాలీగా వెళ్లి మాజీ భారత ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహానికి సమగ్ర శిక్ష ఉద్యోగులు వినతిపత్రం ఇచ్చారు. తమ డిమాండ్లను పరిష్కారం అయ్యే విధంగా రేవంత్ రెడ్డి కి తెలుపాలని ఈ నిరసనను చేపడుతున్నట్టు వాళ్ళు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా అధ్యక్షురాలు వాసంతి మాట్లాడుతూ సీఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, విద్యా బోధన ఆపేసి మహిళల మైన మేము ప్రజా పాలనలో రోడ్లమీదకి ఎక్కి నిరసన తెలుపుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. సమ్మె చేస్తున్న సమయంలో ఇప్పటికే ఇద్దరు ఉద్యోగులు చనిపోయారని, బుధవారం సిద్దిపేట జిల్లా మహిళా ఉద్యోగి సమ్మెలో హార్ట్ స్ట్రోక్ గురైందని ఆమెకు ఏదైనా జరిగితే ప్రభుత్వందే పూర్తి బాధ్యత అని అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనీ, అప్పటివరకు పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇకనైనా ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలుపుకుంటారని మా ఉద్యోగులకు పూర్తి విశ్వాసం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సంపత్, మహిళా అధ్యక్షురాల వాసంతి,నాయకులు శ్రీధర్ రాములు,కాళిదాసు, శైలజ,సంతోష్ రెడ్డి, వీణ, వనజ,మంగా, శ్రీవాణి,గంగా ప్రసాద్,మాధవి, కళ్యాణ్,సంధ్య,లింగం, కృష్ణ,దినేష్,వీణ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న జిల్లా ప్రజలకు అభినందనలు

**- జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ (ఐపీఎస్)**
**- జిల్లాలో 246 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నమోదు**




**తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 01:**యాక్సిడెంట్ ఫ్రీ ఇన్సిడెంట్ ఫ్రీ యే లక్ష్యంగా ఏలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో 31 వేడుకలు.నల్లగొండ జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు జిల్లా ఎస్పి తెలియజేస్తూ, నూతన సంవత్సర వేడుకల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ప్రజల భద్రత కొరకు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి యాక్సిడెంట్ ఫ్రీ ఇన్సిడెంట్ ఫ్రీ ఏ లక్ష్యంగా గత మూడు రోజులుగా జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లా ప్రజలు ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకునేల కట్టుదిట్టమైన భద్రత పరమైయాన చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా కేవలం 31 డిసెంబర్ నాటి అర్ధ రాత్రి మద్యం తాగి వాహనాలు నడుపుతూ 246 పట్టుబడ్డారని వీరందరినీ న్యాయ స్థానం ముందు హాజరు పరచడం ద్వారా జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవడం అభినందనీయం అని తెలిపారు. ప్రజలకు రక్షణ కల్పించడమే ధ్యేయంగా పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు.

# జర్నలిస్ట్ ల రాష్ట్ర 10వ మహాసభ చలో కరీంనగర్ పోస్టర్లు విడుదల



**బెల్లంపల్లి జనవరి 01 తెలంగాణ పత్రిక** బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసి ఏరియా లోని డిజేఎఫ్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో డిజేఎఫ్ జిల్లా అధ్యక్షులు బద్రి చేతులమీదుగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కేకు కట్ చేసి అనంతరం ఈ నెల 10వ తారీఖున జరగబోయే డిజేఎఫ్ జర్నలిస్తుల రాష్ట్ర 10వ మహా సభ పోస్టర్లను విడుదల చేసారు.అలాగే క్లబ్ లో ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎనగందుల దత్తు, ఉపాధ్యక్షునిగా శంభోజీ శ్రీను, ట్రెజరర్ గా మోజెస్ కిరణ్ ను ఎన్నుకోవడం జరిగింది.వారిని శాలువాతో సన్మానించరు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు బద్రి మాట్లాడుతూ...విలేకరుల పై జరుగుతున్నటువంటి దాడులను కందిస్తూ, ప్రభుత్వం నుండి వేలేకర్లకు రావలసిన 2 గుంటల ప్రభుత్వ భూమి,ఇచ్చి ఇంటి నిర్మాణానికి సహకరించాలని ఇది ప్రభుత్వ మినిఫెస్టేలో కూడా ఉందన్నారు.అన్ని నియోజకవర్గల్లో ఆదామరిచారాని, విలేకరులకు హెల్త్ కార్డులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలనీ,విలేకర్ల పిల్లలకు కార్పొరేట్ పాఠశాలల్లో ఉచిత విద్య అందించలానే ముఖ్యమైన లక్షాలతో ముందుకులుతున్న అటువంటి, డిజేఎఫ్ వందల వేల జర్నలిస్తులను కలెగలుపుకొని విలేకరుల హక్కుల సాధనకోసం ఏకైక ఆర్గనైజేషంగా ప్రారంభమైనటువంటి డిజేఎఫ్ ఇలా ముందుకు సాగిపోవడం శుభ సూచికమన్నారు. ఈ కార్యక్రమం లో డిజే ఎఫ్ జిల్లా నాయకులు, క్లబ్ అధ్యక్షులు ఎనగందుల దత్తు, ఉపాధ్యక్షులు శంభోజీ శ్రీను, మోజెస్ కిరణ్, సలీమ్, యూసుఫ్, హరికృష్ణ, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# జీటి త్రిబుల్ ఏస్ చర్చిలో నూతన సంవత్సర వేడుకలు

**మహిళా లకు చీరాల పంపిన**




**(తెలంగాణం పత్రిక), మంగపేట,జనవరి 01**ములుగు జిల్లా మంగపేట మండలం నరసింహసాగర్ గ్రామంలో జీటి త్రిబుల్ ఎస్ చర్చిలో పాస్టర్ లాజర్ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించడం జరిగింది. జాకోబ్ సహకారంతో ఈ కార్యక్రమంలో 80 మంది మహిళలకు పైగా చీరలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పాస్టర్ లాజరు మాట్లాడుతూ..గత సంవత్సరంలో మనకు కలిగిన బాధలను అధిగమించడానికి తండ్రి ఏసు కృప మనకు ఎల్లవేళలా తోడుంది ఈ నూతన సంవత్సరంలో తండ్రి ఏసు ప్రభువు ను అనుసరిస్తూ ఆనందం, అభివృద్ధి, ఆహ్లాదకరమైన జీవితాన్ని పొందుతూ ఎల్లవేళలా యేసును స్మరిస్తూ జీవిస్తే ఆ జీవితం ఎప్పటికీ గొప్పగా చెక్కబడుతుంది, ఈ నూతన సంవత్సరంలో చెడును విడిచి మంచి వైపు ప్రయాణించాలి, ద్వేషాన్ని విరిచి ప్రేమను పంచాలి, స్వార్థాన్ని విరిచి మానవత్వాన్ని చాటాలి, అసూయను విడిచి త్యాగాన్ని మన గుణం లో అలవర్చుకోవాలి అలా ఎవరైతే జీవిస్తారో వారు యేసు అనుక్షణం వెంబటిస్తున్న వారిగా చెప్పబడుతారు, వారికి ఎల్లవేళలా యేసు ప్రేమ కృప మిక్కిలి అందుతుంది అని పాస్టర్ లాజర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు, సంఘ విశ్వాసిలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సబ్ డివిజన్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రాజేష్ మీనా



**నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 1:–** నిర్మల్ సబ్ డివిజన్ కి ఎ.ఎస్.పి గా నూతనంగా నియమితులైన రాజేష్ మీనా ఐ.పి.ఎస్. బుధవారం సబ్ డివిజన్ భాధ్యతలు స్వీకరించి మర్యాద పూర్వకంగా జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఐ.పి.ఎస్ ని కలిశారు. ఈ సందర్భంగా నిర్మల్ సబ్ డివిజన్ సమస్యలపై చర్చించటం జరిగింది. రాజేష్ మీనా ఐ.పి.ఎస్ రాజస్థాన్ రాష్ట్రానికి చెందినవారు, ఐఐటీ జోద్పూర్ లో ఇంజనీరింగ్ పూర్తిచేసారు. 2022 లో సివిల్స్ లో ఐపీఎస్ గా సెలెక్ట్ అయ్యారు. ట్రైనింగ్ పూర్తీ చేసుకుని గ్రేహౌండ్ లో దళ కమాండర్ గా విధులు నిర్వర్తించి ఇప్పుడు నిర్మల్ సబ్ డివిజన్ ఎ.ఎస్.పి గా నియమితులయ్యారు

# ఘనంగా విజయ్ దివస్..



**నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 1:–** నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ ఆధ్వర్యంలో 'విజయ్ దివస్ ' ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భమున 'భీమాకోరేగావ్' యుద్ధంలో అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించి కుల అహంకార పీష్వా సైన్యాలను ఓడించిన మహార్ సైనికులకు ఈ సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బుద్ధ విహార్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కుంటోల్ల వేంకట స్వామి, మధుకర్ మునేశ్వర్ సభ్యులు మురళీ, క్రాంతికిరణ్, సంజీవ్, భగత్ నారాయణ, మధు, భీమన్న, గంగన్న, నరేష్, పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ‘అతి వేగం ప్రాణానికే ప్రమాదం’

‘వేగం కన్నా ప్రాణం మిన్న’, ‘అతి వేగం ప్రాణానికే ప్రమాదం ’ వంటి సూక్తులు నిత్యం వింటుంటాం. బైక్ నడపడంలో తాము నేర్పరులమని, శిరస్త్రాణం అవసరం లేదని, ఇది శిరోభారం మాత్రమేనని భావిస్తుంటాం. శిరస్త్రాణం (హెల్మెట్) ఒక రక్షణాస్త్రం ద్విచక్ర వాహనదారుల తలకు భద్రత కల్పించే రక్షణ కవచం. శిరస్త్రాణంతో ప్రాణం పదిలం. ‘సోదరా నెత్తిన పెట్టుకో హెల్మెట్/ అది నీ తల చుట్టూ గట్టి సాకెట్/ హెల్మెట్ వుంటే నీ లైఫ్ నాటౌట్/ హెల్మెట్ లేకుంటే నీ లైఫ్ రనౌట్’ అంటాడో కవి. ఎండావానలకు, మంచు, చలి, దుమ్మూధూళికి కూడా రక్షణగా నిలుస్తుంది. యువత బైక్ ఎక్కితే చాలు మితిమీరిన వేగం, మద్యం మత్తులో నడపడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం పరిపాటిగా మారింది. ఇటీవల యువత సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్‌రూట్, ఓవర్‌టేక్ చేయడం, నిర్లక్ష్యంగా హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తూ నిండుప్రాణాలు బలిపెట్టుకుంటున్నారు. కుటుంబాలకు, ఆత్మీయులకు దు:ఖాన్ని మిగుల్చుతున్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్న సంఘటనలు ఇటీవల ఎక్కువయ్యాయి. ‘శరీరానికి శిరస్సు ప్రధానం, ఇంద్రియాలలో నేత్రం ప్రధానం, షడ్రుచులలో ఉప్పు ప్రధానం, నదులకు నీరు ప్రధానం’ అని సుభాషిత రత్నావళి చెబుతుంది. కానీ, శిరస్సుకు శిరస్త్రాణం ప్రధానం అని జీవితం చెబుతుంది. ఉరుకుల పరుగుల జీవితంలో వేగానికున్న ప్రాధాన్యత భద్రతకు ఇవ్వకపోవడంతో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. హెల్మెట్ లేకపోతే ఏమౌతుందిలే అన్న చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల ఎంతోమంది యువకులు ప్రాణాలను కోల్పోతున్నారు. దేశంలో ఏడాదికి సగటున 1.78లక్షల మంది రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారని, అందులో 60మంది 18నుంచి 34 ఏళ్లలోపు వారేనని సాక్షాత్తూ కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఇటీవల లోక్‌సభలో వెల్లడించారు. దేశంలో ప్రతి గంటకూ దాదాపు 53 ప్రమాదాలు, 19 మరణాలు జరుగుతున్నాయి. దీనిలో 45శాతం ద్విచక్ర వాహన ప్రమాదాలేనని కేంద్రమంత్రి తెలిపారు. దేశంలో ప్రస్తుతం యువ జనాభా ఎక్కువగా వుంది. అయితే, ప్రస్తుతం 15 ఏళ్ల లోపు వున్న బాలల శాతం 2036 నాటికి గణనీయంగా తగ్గనుందని ‘భారతదేశంలో మహిళలు-పురుషులు 2023’ నివేదిక వెల్లడిస్తోంది. దీనికంటే ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే ద్విచక్ర వాహన ప్రమాదాలలో చనిపోతున్న వారిలో ఎక్కువమంది యువతే కావడం. రాష్ట్రంలో 99 శాతం మంది హెల్మెట్ ధరించకుండా బైక్‌లు నడుపుతున్నారని, హెల్మెట్ ధారణ తప్పనిసరి చేయాలని ఎ.పి హైకోర్టు గతంలోనే స్పష్టం చేసింది. తాజాగా ‘హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని, గత జూన్ నుంచి సెప్టెంబర్ మధ్యకాలంలో హెల్మెట్ ధరించకపోవడం వల్ల రాష్ట్రంలో 667 మంది చనిపోయారని’ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. హెల్మెట్ వినియోగించేలా చేయడంలో పోలీసులు కఠినంగా వ్యవహరించకపోవడం వల్లే అంతమంది చనిపోయారని, పోలీసుల అలసత్వం వల్లే ఈ పరిస్థితి నెలకొందని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఒక పరిమితి వరకే బండి వేగం మన చేతుల్లో వుంటుంది. ఆ పరిమితి దాటితే ఆ వేగాన్ని కంట్రోల్ చేయడం కష్టం. వేగాన్ని నియంత్రించుకోలేకపోతే అది ప్రమాదానికి దారితీస్తుంది. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ పెట్టుకోవాలని ‘మోటారు వాహనాల చట్టం 1998లోని 129, 177 సెక్షన్లు చెబుతున్నాయి. దీని ప్రకారం జరిమానా విధించడమే కాదు, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే అవకాశం కూడా వుంటుంది. మనం ప్రయాణించే రోడ్డు రేస్ ట్రాక్ కాదు. వాహనం ఎక్కగానే రేసింగ్ మూడ్‌లోకి వెళ్లిపోవడం వల్ల కోరి ప్రమాదాన్ని తెచ్చుకోవడమే అవుతుంది. టైర్లు, బ్రేకులు, బైక్ కండిషన్ పట్ల శ్రద్ధ పెట్టాలి. చాలావరకు రోడ్డు ప్రమాదాలు, టైర్లు, బ్రేకులు విఫలమవడం వల్లనే జరుగుతాయి. హెల్మెట్ ధరిస్తే ప్రాణాలు కోల్పోకుండా కనీసం గాయాలతోనైనా బయటపడే అవకాశం వుంటుంది. హెల్మెట్లు ప్రమాదాలలో మరణాన్ని నివారించగలవు, నిరోధించగలవు. అయితే, అది మాత్రమే చాలదు. బైక్ నడిపేటప్పుడు నిర్లక్ష్యంగా వ్యవహరించడం మీకే కాదు, తోటి ప్రయాణీకులకు కూడా ప్రమాదమేనన్న విషయం గుర్తించాలి. డ్రైవింగ్‌లో దరి చేరనివ్వకు నిర్లక్ష్యం. హెల్మెట్ ధరించి నిలుపుకో నీ ప్రాణం.

# జననేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కుకునూరుపల్లి మండల కాంగ్రెస్ శ్రేణులు

**-ఘనంగా డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జన్మదిన సంబురాలు**

**- అన్నదానం, బాణసంచ, డీజే చప్పుళ్లతో నర్సారెడ్డి పట్ల అభిమానం చాటిన కాంగ్రెస్ క్యాడర్**



కుకునూరుపల్లి, జనవరి 01,(తెలంగాణ పత్రిక):కుకునూరుపల్లి మండల కేంద్రంలో బుధవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కొంతం కర్ణాకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకలకు మండల నలుమూలల నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. కార్యక్రమంలో నాయకులు తమ అభిమాన నాయకుడు పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. పార్టీకి నర్సారెడ్డి చేస్తున్న కృషి అందరికి ఆదర్శప్రాయమని నాయకులు అభిప్రాయపడ్డారు. పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే తమ లక్ష్యమని నాయకులందరు పేర్కొన్నారు. పదవుల కోసం తమ నాయకుడు ఎన్నడు పాకులాడలేదని నాయకులు అన్నారు. తమ నాయకుడు పార్టీ అభివృద్ధి చెందడం ధ్యేయగా పనిచేస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నర్సారెడ్డి కృతకృత్యులయ్యారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నర్సారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని నాయకులు తెలిపారు. అంతకుముందు కుకునూరుపల్లి బస్టాండ్ వద్ద బాణసంచ కాల్చి నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విరుపాక శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొంతం కర్ణాకర్



ముదిరాజ్, మాజీ సర్పంచ్ లు ఐలం శివ యాదవ్, కాచం నవీన్ కుమార్, మిట్టపల్లి రుషి, కందుకూరి ఐలయ్య, మాజీ ఎంపీటీసీలు తూమ్ మహేందర్, ఇండ్ల కనకయ్య ముదిరాజ్, మైనారిటీ మండల పార్టీ అధ్యక్షులు అబేద్ అలీ, కాంగ్రెస్ నాయకులు రెడ్డమైన రవీందర్, కోల ఉపేందర్, రాజలింగం, కొప్పునూరి వీరేషం, సంతోష్ రెడ్డి, కిష్టారెడ్డి, కన్నమైన మహేష్, మల్లం లక్ష్మణ్, తూమ్ నవీన్, గ్యారమైన స్వామి, కుమార్, రాము, ఈగ తిరుపతి, ఈగ చంద్రం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని విజయవంతం చేసిన ఈ కార్యక్రమం అందరి దృష్టిని ఆకర్శించింది.

# పేద ముసలమ్మకూ రెహమాన్ ఫౌండేషన్ సాయం

**చైర్మన్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ చొరవతో 5000/- వేల రూపాయలు అందజేత**

**సేవ చేయడమే మా అభిమతం : జాటోత్ దవిత్ కుమార్ రెహమాన్ ఫౌండేషన్ సామాజిక సేవకులు**



**కొమురంభీమ్ ఆసిఫాబాద్ లింగాపూర్ డిసెంబర్, తెలంగాణ పత్రిక** కుల, మతాల కంటే మానవత్వం గొప్పదని అంటున్నారు రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ. తాజాగా బుధవారం లింగాపూర్ మండల కేంద్రానికి చెందిన పేద ముసలమ్మ జాటోత్ రాజలీ బాయి (69) గత కొద్దిరోజుల క్రితం పొలం పనులకు వెళ్ళగా ఆకస్మికంగా కాలు జారి పడిపోవడంతో ఎడమ చేయి పూర్తిగా విరిగిపోయింది. రెహమాన్ ఫౌండేషన్ సామాజిక సేవకులు జాటోత్ దవిత్ కుమార్ ద్వారా ఈ విషయం తెలుసుకున్న చైర్మన్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ స్వయంగా ఇంటికొచ్చి విషయాన్ని తెలుసుకొని, ముసలమ్మను పరామర్శించి ఆమె ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని లితన సామాజిక సేవలో భాగంగా 5000/- వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి మనోధైర్యాన్నిచ్చారు. కులం, మతం పేరిట కొట్టుకుంటూ వర్గాలుగా విడిపోతున్న ఈ రోజుల్లో మతాలు వేరైన ఓ ముసలమ్మకు అండగా నిలిచిన రెహమాన్ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధి గొప్పతనాన్ని అందరూ అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రెహమాన్ ఫౌండేషన్ సభ్యులు షేక్ హనీఫ్, షేక్ ఖాసిం, ఆడే అశ్విన్ నాయక్, గ్రామ నాయక్ రాథోడ్ కిరణ్ నాయక్, గ్రామ పెద్దలు జాదవ్ గణపత్ నాయక్, వినోద్ నాయక్ లు ఉన్నారు.

# రాజన్న గుడిలో భక్తుల సందడి



**వేములవాడ జనవరి 01తెలంగాణ దినపత్రిక** వేములవాడ శ్రీరాజరాజేశ్వర ఆలయంలో నూతన సంవత్సర సందర్భంగా బుధవారం భక్తుల సందడి నెలకొంది. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. ధర్మ దర్శనంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. స్వామివారికి ఉదయం ప్రత్యేక అభిషేక పూజ కార్యక్రమాలు అర్చకులు నిర్వహించారు.

## వేములవాడ: అయ్యప్ప ఆలయం వద్ద రోడ్డు ప్రమాదం



**వేములవాడ జనవరి 01తెలంగాణ దినపత్రిక**వేములవాడ పట్టణంలోని అయ్యప్ప ఆలయం సమీపంలో గల బ్రిడ్జిపై ఆర్టీసీ బస్సు, కారు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ప్రాణాపాయం తప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సింది. హైదరాబాద్ నగరానికి చెందిన సాంబయ్య అనే భక్తుడు రాజన్న దర్శనార్థం వస్తున్న సమయంలో కామారెడ్డికి చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొన్నట్లు సమాచారం.

# టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 01(తెలంగాణ పత్రిక ):** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్( టీఎస్ యుటిఎఫ్ )నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ని జిల్లా కార్యాలయంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఎస్ యుటిఎఫ్ నిరంతరం ప్రభుత్వ విద్యారంగా బలోపేతం కోసం ,ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పనిచేస్తుందని నూతన సంవత్సరంలో దీర్ఘ కాలికంగా పెండింగ్లో ఉన్న విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించుకునేందుకు పోరాటాలు నిర్వహిస్తున్నదని తెలిపారు.కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జె యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కే అరుణ భారతి, పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి జి వెంకటయ్య, జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, బి ఆడం , వి రమేష్, డీలాలు కే పాండురంగ చారి, ఆర్ శ్రీను, జి శోభ రాణి, బి ఆనంద్, ప్రవీణ్ కుమార్, కే సీనయ్య, రామకృష్ణ, ఎ సీనయ్య, వనమాలశ్రీనివాస్, ఏం చిత్తరంజన్ రెడ్డి , ఎన్ సైదా, ఎం యాదయ్య, ఎస్.కె సయ్యద్ హుస్సేన్ , కే రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్న సేవలో ప్రభుత్వ విప్ ఆది



**వేములవాడ జనవరి 01తెలంగాణ దినపత్రిక**వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారిని బుధవారం వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయానికి చేరుకోవడంతో ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం అర్చకులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**- క్రైస్తవ సోదరులకు స్వీట్లు, పండ్లు పంపిణీ**

**- ఐద్వా టూ టౌన్ అధ్యక్షురాలు ఊర్మిల**





**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 01**:మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఐద్వా వన్ టౌన్ కార్యదర్శి మనుల అరుణ, టూ టౌన్ అధ్యక్షురాలు ఊర్మిల కోరారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆయా చర్చిలలో కేకులు, స్వీట్లు, అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న దేశంలో మహిళలు సగభాగంగా ఉండి అన్ని రంగాలలో రాణించి ఉన్నత స్థానాల్లో ఎదగాలని కోరారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. మహిళలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. మహిళల సమస్యల పరిష్కారం కోసం వారి అభివృద్ధికి ఐద్వా పని చేస్తుందని చెప్పారు. మహిళల హక్కుల కోసం పోరాటం చేస్తుందన్నారు. మహిళా సంఘం బోలోపేతానికి మహిళలు కలిసి రావాలని పిలుపునిచ్చారు.

## రాజన్న సేవలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్



**వేములవాడ డిసెంబరు 01తెలంగాణ దినపత్రిక** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని బుధవారం ప్రభుత్వ విప్, ధర్మపురి %మీూా% అడ్లూరి లక్ష్మణ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయానికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనానంతరం ఆలయ అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# డా.పోతుగంటి వీరాచారికి ఘనంగా సన్మాం




సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 01(తెలంగాణ పత్రిక ):హైదరాబాద్ నారాయణగూడ లోని తాజ్ మహల్ హోటల్లో జనవరి 1, బుధవారం రోజున మహర్షి వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ వి.డి. రాజగోపాల్ ఏర్పాటు చేసిన కవి సమ్మేళనంలో ముఖ్య అతిథిగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్ హాజరయ్యారు.కవి, రచయిత, సామాజిక కార్యకర్త, భానుపురి సాహితీ వేదిక అధ్యక్షులు డా.పోతుగంటి వీరాచారిని ఆయన ఘనంగా సన్మానించారు . మహిళలు ఇంకెన్నాళ్ళు ఈ ఘోరాలు కవితా పఠనంతో పలువురిని ఆకట్టుకున్న వీరాచారిని పలువురు కవులు అభినందించారు.వి.డి.రాజగోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కళారత్న , నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు. బిక్కి కృష్ణతెరసం అధ్యక్షులు నాళేశ్వరం శంకరం,కవి,సినీ గేయ రచయిత, ఆంధ్రప్రదేశ్ నంది పురస్కార గ్రహీత సాదనాల వేంకటస్వామి నాయుడు, విమల సాహితీ సమితి అధ్యక్షులు జెల్ది విద్యాధర్ రావు,గజల్ క్వీన్ రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి, రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్, ప్రముఖ కవి ఎ.యల్.కృష్ణారెడ్డి , కుసుమ ధర్మన్న కళాపీఠం అధ్యక్షురాలు డా.రాధా కుసుమ,డా.రవీంద్ర బాబు అరవా ఇరు తెలుగు రాష్ట్రాల కవులు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సంవత్సరం రోజు లక్ష్మీనరసింహుడి

# దర్శనానికై బారులు తీరిన జనం



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 1**:ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ శ్రీ లక్ష్మీనరసింహుడి దర్శనానికై జనం వివిధ గ్రామాల, పట్టణాల నుండి ఆలయానికి వచ్చిన భక్తులు బారులు తీరి దర్శించుకున్నారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని పలువురు వాహన పూజలు, ఓడి బియ్యాలు ముక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ ఆంగ్ల నూతన సంవత్సరములో మాకు ఎలాంటి కరువు కాటకాలు, కష్టాలు రాకూడదని, మేమంతా ఆరోగ్యవంతులగా ఉండాలని మొక్కుకున్నారు.

# నిజామాబాద్ అర్బన్ అభివృద్ధికి TUFIDC ద్వారా 60 కోట్లు మంజూరు

**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు..**
**గతంలో కవిత ఎంపీ గా నిజామాబాద్ కు చేసిన ఒక్క అభివృద్ధి పని లేదు: నూడ చైర్మన్ కేశ వేణు**

**నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 01**నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు,నూడ చైర్మన్ కేశ వేణు బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కేశవ వేణు నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతన సంవత్సర కానుకగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం అభివృద్ధికి అన్ని డివిజన్లో సిసి రోడ్లు డ్రైనేజీల నిర్మాణాల కొరకు 60 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందని,ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రజల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు.అదేవిధంగా అమృత్ స్కీం,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కొరకు 400 కోట్లు మంజూరు చేయడం జరిగిందని ఆ పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోని ప్రజలకు ఇచ్చిన హామీలలో దాదాపు 80% హామీలను పూర్తి చేయడం జరిగిందని,కానీ గతంలో టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆయన అన్నారు. అధికారం కోల్పోయిన తర్వాత నిజామాబాద్ కు చుట్టపు చూపుగా వచ్చిన కవిత రాష్ట్రంలో నిజామాబాద్ అర్బన్ లో అభివృద్ధి జరగడం లేదని మాట్లాడుతున్నారని, గతంలో కవిత ఎంపీగా ఉన్నప్పుడు నిజామాబాద్ లో ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేయలేదని, కేవలం ముఖ్యమంత్రి కూతురుగా హోదను మాత్రమే అనుభవించిందని ప్రజల గురించి ఏ రోజు ఆలోచించలేదని ఆయన అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నిజాంసాగర్ ఫ్యాక్టరీ మూత పడిందని ఆ సమయంలో ఎంపీగా ఉన్న కవిత ఏ రోజు మాట్లాడలేదని అన్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి షుగర్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తుందని ఆయన తెలిపారు. అదే విధంగా బిజెపి ఎంపీ అరవింద్ తనకు మోడీతో దగ్గర సంబంధం ఉంది అని చెప్తున్నాడని, నిజామాబాద్ పార్లమెంటు లో ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా తీసుకురాలేదని, కేవలం ప్రగల్బాలు పలకడానికి ఆరవింద్ సరిపోతున్నాడని, ఇకనైనా ప్రజలకు సేవ చేయాలని హితవు పలికారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షల వరకు పెంపు,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించామని,దాదాపు 90 రైతులకు 2 లక్షలోపు రుణమాఫీ చేశామని




అన్నారు.మరొక్క సారి కవిత కాంగ్రెస్ ప్రభుత్వం పై అబద్ధపు మాటలు పట్లడితే మహిళా కాంగ్రెస్ నాయకులు తరిమి కొడతారని కేశ వేణు అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జావేద్ అక్రమ్,కార్పొరేటర్ క్కుద్దస్,జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్,కార్పొరేటర్ రోహిత్,బీసీ సెల్ నగర అధ్యక్షులు నాగరాజు,ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు వినయ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశ మహేష్,లవంగ ప్రమోద్,మహిళా కాంగ్రెస్ నాయకులు పద్మ,అపర్ణ,శుభం,అయ్యూబ్,ఆకుల మహేందర్,సాయి కుమార్,హరూల్ ఖాన్,కుద్దస్,వాలి మరియు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 01, (తెలంగాణ పత్రిక):** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును బుధవారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లోని మాజీ మంత్రి హరీష్ రావు నివాసంలో ఆయనను కలిసిన శ్రీనివాస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ సందర్భంగా రాబోయే కాలంలో ఉద్యమ స్ఫూర్తితో పనిచేస్తూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసే వరకు ప్రజల పక్షాన పోరాడాలని హరీష్ రావు శ్రీనివాస్ కు సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలని, ఆ దిశగా పార్టీ శ్రేణులు ముందుకు వెళ్లాలని హరీష్ రావు పేర్కొన్నారు.

## స్నేహ సొసైటీ దివ్యాంగుల పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు...

**నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి జనవరి 01** యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అవసరమని ప్రముఖ ఎన్నారై రామ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు నోముల రామచంద్రారెడ్డి అన్నారు.. స్నేహ సొసైటీ స్వచ్ఛంద సంస్థ పై ఉన్న నమ్మకంతో వయో మానసిక దివ్యాంగుల ఉన్నతి కోసం వృత్తి శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసేందుకు ఆర్థిక సహాయం అందజేసినట్టు ఆయన తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను దివ్యాంగ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, ప్రముఖ ఎన్నారై నోముల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులతో కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..యువతకు నైపుణ్యాభివృద్ధి అవసరమని తెలిపారు.. దివ్యాంగుల వయో మానసిక దివ్యాంగుల ఉన్నతి కోసం తన వంతు బాధ్యతగా వృత్తి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు తన వంతుగా లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని తెలిపారు.ఈ వృత్తి శిక్షణా కేంద్రంతో మానసిక దివ్యాంగులు వారి కాళ్లపై వారు నిలబడగలుగుతారని ఆయన తెలిపారు.వృత్తి శిక్షణా కేంద్రాన్ని స్నేహ సొసైటీలో ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.స్నేహ సొసైటీ పై ఉన్న నమ్మకంతో ఎంతోమంది దివ్యాంగులు ఉన్నత శిఖరాలు అధిరోహించారని అన్ని పరిగణలోకి తీసుకొని ఈ వృత్తి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చినట్టు ఆయన తెలిపారు. అనంతరం స్నేహ సొసైటీలో ఆశ్రయం




పొందుతున్న ఆరుగురు అనాధ దివ్యాంగులకు నూతన సంవత్సరం సందర్భంగా వారికి ద్వారా కేక్ కట్ చేశారు.అనాధ దివ్యాంగుల్లో సైతం మానసిక ధైర్యం పెంచి,ఆత్మ న్యూనత భావన తొలగించి వారిలో మనోధైర్యం పెంచేందుకు స్నేహ సొసైటీ కృషి చేయడం వారి పనితీరుకు నిదర్శనం అన్నారు.అనాధ దివ్యాంగుల అయినప్పటికీ వారికి నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పుట్టినరోజు వేడుకలు జరపడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో మానసిక దివ్యాంగులు అందులో యోగా,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నూతన సంవత్సర వేడుకల్లో స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి,కార్యదర్శి ఎస్.సిద్దయ్య వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి,కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్మయి,రామ్ నోముల చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి వాసు గౌడ్,ప్రాజెక్టు కమిటీ చైర్మన్ జీవన్ దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి జన్మదిన వేడుకలు

**కొండపాక, జనవరి 01, (తెలంగాణ పత్రిక)**:కొండపాక మండల పరిధిలోని వెలకట్ట ఎక్స్ రోడ్డువద్ద బుధవారం కొండపాక మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు చేశారు. తూముకుంట నర్సారెడ్డి జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షులు వాసరి లింగారావు మాట్లాడుతూ నర్సారెడ్డి నిరంతరం పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పనిచేసేటటువంటి మహోన్నత వ్యక్తి అని, ప్రజలలో నిరంతరం ఉంటూ ప్రజలతో మమేకమై ప్రజల జీవన విధానంలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి అనేక సేవలందించడంతోపాటు ఇప్పుడు జిల్లా అధ్యక్షులుగా ఉంటూ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ఆపదలో ఉన్న వారిని ఆదుకున్నటువంటి గొప్ప మనసున్న మారాజు నర్సారెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని మరెన్నో పదవులను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొయ్యడ వెంకటేశం, గజవెల్లి సుదర్శన్, మాజీ ఎంపీపీ అనసూయ కనకరాములు, పార్టీ సీనియర్ నాయకులు బట్ట పరశు



రాములు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొమ్ము మల్లికార్జున్ మాదిగ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పంజా చిరంజీవి యాదవ్, కొండపాక మండల యూత్ ప్రెసిడెంట్ వేముల బాబు, వివిధ గ్రామాల అధ్యక్షులు రమేష్ యాదవ్, తాళ్లపల్లి అంజయ్య, వెంకటేశం, బ్రహ్మం, పంజా అఖిల్, మాజీ ఎంపిటిసి మల్లేశం, మంద కొమురయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సిద్ధులు, రాజుగారు, మల్లేశం, యాదగిరి, ప్రవీణ్, రవీందర్, కొలుపుల గంగాధర్, ఆరేపల్లి శ్రీనివాస్, మల్లేశం, అడ్వకేట్ రాజు, మాజీ ఉపసర్పంచ్ రమేష్, అరిఫ్, నరసింహులు, నాగరాజు, కొమ్ము సురేష్, మిద్దె భవాని, బాకీ రాజశేఖర్, సుధాకర్, దయ్యాల బద్రి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేశారు.

## సహకరించిన అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తా..

**రాష్ట్రంలోనే ఆదర్శ పాఠశాలగా అభివృద్ధి..**
**గాయత్రీ నుంచి రూ.1 కోటి ఇస్తున్నట్లు ప్రకటన.**
**రాజ్యసభ సభ్యులు రవిచంద్ర.**



**( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 1 :** ఇనుగుర్తి మండలం కోసం సహకరించిన అన్ని గ్రామాలను,మండల కేంద్రం ఇనుగుర్తిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని రాజ్యసభ సభ్యులు(ఎంపి) వద్దిరాజు రవిచంద్ర ప్రకటించారు. రవిచంద్ర నాన్న కీ.శే.వద్దిరాజు నారాయణ వర్ధంతి కార్యక్రమంలో సోదరులు వద్దిరాజు కిషన్,దేవేందర్,వెంకన్న, మోహన్,పెద్ద వెంకన్న లతో పాటు కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం పాల్గొన్నారు. అనంతరం తాను చదువుకున్న హై స్కూల్ ను సందర్శించి కలియతిరి గారు. తన తల్లిదండ్రులైన స్వర్గీయ వెంకటనారాయణ-వెంకట నర్సమ్మ మెమోరియల్ ట్రస్ట్ పేరున తమ గాయత్రి గ్రూప్ ఆఫ్ కంపెనీ నుంచి రూ.1 కోటి కేటాయించి రాష్ట్రానికే రోల్ మోడల్ హై స్కూల్ గా డెవలప్ చేస్తామన్నారు.ఈ మేరకు జిల్లా



కలెక్టర్ తో మాట్లాడానని,మరో రూ.7 కోట్లు సైతం మంజూరవుతాయని,త్వరలోనే ఎస్టిమేషన్ కోసం అధికారులను పంపించనున్నట్లు తెలిపారు. శిథిలావస్థలో ఉన్న బిల్డింగులను తొలగించి పాఠశాల తో పాటు, కాలేజీ ఏర్పాటుకు కావలసిన భవనాలన్నీ నిర్మిస్తారన్నారు.అందమైన గార్డెన్ తో పాటు, వాలీబాల్ క్రీడకు ఆయువు పట్టైన ఇనుగుర్తి హై స్కూల్లో క్రీడా గ్రౌండ్ ఏర్పాటవుతుందని తెలిపారు. శివాలయం తో పాటు రోడ్లు ఇతర సౌకర్యాలన్ని తన రాజకీయ సహచరులతో కలిసి కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న గౌడ్,దార్ల రామ్మూర్తి,బైరు చిన్న బాలయ్య గౌడ్, పింగిలి శ్రీనివాస్,బొమ్మెర ఎల్లగౌడ్,గుజ్జునూరి బాబురావు,బేతమల్ల చంద్రయ్య,గండు నాగయ్య గౌడ్,కావటి నరసయ్య,మలిశెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆపన్న హస్తం అందించిన ఆది

**కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కై ఆరు లక్షల ఎల్ వో సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్**

**వేములవాడ జనవరి 01తెలంగాణ దినపత్రిక** వేములవాడ పట్టణం బాగవంతరావు నగర్ చెందిన పండుగ సంతోష్ గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు.. సంబంధిత సమస్యపై వైద్యులను సంప్రదించగా కిడ్నీ మార్పిడి చేయవలసిందిగా వైద్యులు తెలుపగా అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ
ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా
ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు 6 లక్షల రూపాయలను మంజూరు చేపించి ప్రభుత్వ విప్ స్వయానా వారి ఇంటికి వెళ్లి బాధితులకు అందజేసి వారికి అండగా ఉంటానని భరోసా కల్పించారు..





## తమ సమస్యల సాధనకై నిరవధిక సమ్మె ప్రారంభించిన సివిల్ సప్లై అమాలీలు

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 1**:కామారెడ్డి జిల్లా కామారెడ్డి ఆర్ డి ఓ ఆఫీస్ ముందు సివిల్ సప్లై హమాలీలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ ఏఐటియుసి ఆధ్వర్యంలో సివిల్ సప్లై హమాలు నిర్వాదిక సమ్మెను బుధవారం ప్రారంభించారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న హమాలీలు చేస్తూనే సమ్మె ప్రారంభం రోజు ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ రాష్ట్ర సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది వీఎల్ నరసింహారెడ్డి హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వము పెంచిన అమలు రేట్లు అమలు చేయకుండా సంవత్సరం పాటు కాలయాపన నిర్వహించారని, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చర్చలకు పిలిచి ఎగుమతి దిగుమతి రేట్లు క్వింటాలకు 29 రూపాయలు పెంచిన అమలీల రేట్లను వెంటనే అమలు చేయాలని జీవోలు వెంటనే విడుదల చేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా కామారెడ్డి జిల్లాలో 7 గోదాములు అద్దె భవనాలోనే కొనసాగుతున్నాయని, అనేక సమస్యలతో కార్మికులు జిల్లా వ్యాప్తంగా ఇబ్బందులకు గురవుతున్నారని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వము సొంత గోదాములు నిర్మించాలని ఆయన అన్నారు. అట్లాగే ఈఎస్ఐ సౌకర్యం, 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని, ప్రమాదలో మృతి చెందిన కార్మికునికి పది లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా ఎగుమతి దిగుమతి రేట్లు రాష్ట్ర ప్రభుత్వము పెంచకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమానికి సిద్ధం కావాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. నిరుపేదలకు బియ్యము అందించే కార్మికులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వము పూర్తిగా వైఫల్యం చెందిందని ఇప్పటికైనా వీరి డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ నిరువాధిక సమ్మెలో కామారెడ్డి ఎమ్మెల్యేస్ పాయింట్ కార్మికులు. కే బీరయ్య, వై గంగరాజు, కె బాజీ భీమయ్య, ఎల్లేశం శ్రీనివాస్, సంపత్, ప్రసాద్, ప్రవీణ్, మహేష్, బాలమల్లు, కిష్టయ్య, సంపత్, సాయిలు, శ్రీకాంత్, పద్మ మొదటిరోజు రోజు సమ్మెకు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి బాలరాజ్. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్. దశరథ్ కామారెడ్డి మున్సిపల్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ సుదర్శన్ రాజు. డి ఈ ఓ శ్రీకాంత్ ఈ సమ్మెకు సంఘీభావం తెలిపారు.

## జన్మదినం పురస్కరించుకొని అన్నదానం నిత్యవసర వస్తువుల పంపిణీ

**వేములవాడ,జనవరి 01 తెలంగాణ దినపత్రిక,**వేములవాడ పట్టణంలోని మోచి సంక్షేమ సంఘం కోశాధికారి హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు ప్రజాభూమి పాత్రికేయులు అయినటువంటి శ్రీ కావల్ల మహేష్ గారి జన్మదిన సందర్భంగా అన్నపూర్ణ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అలాగే తంగలపల్లి లోని శ్రీలగిశెట్టి టి విశ్వనాథం స్మారక వృద్ధాశ్రమంలో నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది అలాగే ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం తనకు చాలా సంతోషంగా ఉందని భవిష్యత్తులో కూడా ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేయడానికి తాను సిద్ధంగా ఉన్నట్టు మహేష్ తెలిపారు తన పుట్టినరోజు వృద్ధాశ్రమంలో వృద్ధులతో జరుపుకోవడం తనకు ఎంతో మధుర జ్ఞాపకం గా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ ఉపాధ్యక్షులు రేగురి రాము కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్ నరేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు ...



## కేజీబీవీ విద్యార్థినులతో కలిసి అల్పాహారం స్వీకరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ-పత్రిక జనవరి 1:-** బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కేజీబీవీ విద్యార్థినులతో కలిసి ఉదయం పూట అల్పాహారాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటిస్తూ, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. నూతన సంవత్సరంలో నూతన ఉత్సాహంతో ముందుకెళ్లాలని సూచించారు. విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## వేములవాడ: ఆటో యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**వేములవాడ జనవరి 01తెలంగాణ దినపత్రిక**వేములవాడ
డివిజన్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అయితే డివిజన్ ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన మద్రిపల్లి రాజును ఎన్నుకొని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో ఆటో యూనియన్ కార్మికుల అభివృద్ధికి పాటుపడతానని, తన ఎన్నికకు సహకరించిన యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు



# తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలకు అనుమతిని స్వాగతిస్తున్నాం

**- సిద్దిపేట జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు ఆరేపల్లి మహదేవ్ గౌడ్**

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 01, (తెలంగాణ పత్రిక):** తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలకు తిరుమలలో అనుమతిని ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలం దుద్దెడ తాజా మాజీ సర్పంచ్, సిద్దిపేట జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు ఆరేపల్లి మహాదేవ్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుమల తిరుపతిలో తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల సిఫార్సు లేఖలను అనుమతించేందుకు సీఎం చంద్రబాబు అంగీకరించడాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని



అన్నారు. వారానికి నాలుగు సిఫార్సు లేఖలు అనుమతించేందుకు సీఎం అంగీకారం తెలపడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. వారానికి రెండు బ్రేక్ దర్శనాలు, రెండు మూడు వందల రూపాయల దర్శనాలకు సంబంధించి సిఫార్సు లేఖలు అనుమతించేందుకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం తెలంగాణ ప్రాంత ప్రజా ప్రతినిధులకు దక్కిన గౌరవం అన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధులకు ప్రాధాన్యం దక్కడం లేదని ఇటీవల కొందరు నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్న విషయం అర్థం చేసుకున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుమలలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులేఖలకు అనుమతించాలని తీసుకున్న నిర్ణయం అభినందనీయమని ఆరేపల్లి మహాదేవ్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని తెలంగాణ ప్రాంత వెంకన్న భక్తులు దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన

**- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**

**తొగుట, జనవరి01(తెలంగాణ పత్రిక):** దుబ్బాక నియోజకవర్గం తొగుట మండలంబండారుపల్లి మెట్టు గ్రామంలో మాజీమంత్రి, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే స్వర్గీయులు చెరుకు ముత్యం రెడ్డి జయంతి సందర్భంగా బుదవారం మల్కాజిగిరి మాజి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ముత్యంరెడ్డి విగ్రహన్ని ఆవిష్కరణ చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నాయకుడు ముత్యంరెడ్డి అని అన్నారు. ఆయన చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి ఎమ్మెల్యే గా, మంత్రిగా పనిచేసిన సమయంలో ఎంతో మంది ప్రజలకు,రైతులకు ఎనలేని సేవలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పూజల హరికృష్ణ, దుబ్బాక నియోజకవర్గం లోని వివిధ మండల పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మాజీ ఏఎంసీ



చైర్మన్లు, వైస్ చైర్మన్లు, తాజా మాజీ సర్పంచ్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎస్సీ సెల్, బీసీ సెల్, నాయకులు మహిళా నాయకురాలు, ప్రజా ప్రతినిధులు చెరుకు కుటుంబ అభిమానులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భీమ్ కోరే గామ్ మహర్ వీరుల వారసత్వాన్ని కొనసాగిద్దాం

**- డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు**

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 01, (తెలంగాణ పత్రిక):** అంటరానితనాన్ని శాశ్వతంగా కొనసాగించి తమ బానిసత్వం కింద మగ్గాలని అణిచివేసిన పిష్వ బ్రాహ్మణులపై తిరుగుబాటు చేసి ఓడించిన భీమా కోరేగామ్ మహర్ వీరుల వారసత్వాన్ని బహుజనులు కొనసాగించాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు పిలుపునిచ్చాడు. భీమా కోరేగామ్ విజయ దివాస్ సందర్భంగా బుధవారం గజ్వేల్ మండలం బెజుగామలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బ్యాగరి వేణు మాట్లాడుతూ 1818 జనవరి 1న 28 వేల పిశ్వల సైన్యాన్ని 500 మంది మహార్ వీరుల ఓడించి చారిత్రాత్మకమైన విజయం సాధించారని అన్నాడు. ప్రతి జనవరి 1న డాక్టర్ అంబేద్కర్ భీమా కోరేగామ్ వెళ్లి మహర్ వీరుల స్థూపానికి నివాళులు అర్పించే వారని వేణు గుర్తు చేశారు. మహర్ వీరుల విజయాన్ని స్ఫూర్తితో




బహుజనులు ఉద్యమించాలని కోరారు. అలాగే దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో చేపట్టిన నవంబర్ 26 నుండి జనవరి 26 వరకు భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారోద్యమం మరోసారి చేసామన్నాడు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అండాలు, సత్యనారాయణ, గ్రామ నాయకులు కళాధర్, చంద్రం, బాల్ నర్సింలు, బాల్ రాజు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మద్యం, డ్రగ్స్ కు బానిసలు కావద్దు

**- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన**

**దుబ్బాక ప్రతినిధి, జనవరి01(తెలంగాణ పత్రిక):** మద్యానికి,డ్రగ్స్ కు బానిసలుగా మారవద్దని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన అన్నా రు. బుధవారం తుకారాం గేట్ లో డిబిఎఫ్ అధ్వర్యంలో మద్యం, డ్రగ్స్ వ్యతిరేక ప్రచారొద్యమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పులి కల్పన మాట్లాడుతూ యువత డ్రగ్స్, మద్యానికి బానిసలై భవిష్యత్తు గందరగోళంగా మార్చుకుంటున్నార న్నారు. మద్యం అమ్మకాలను ఆరి కట్టాలని డిమాండ్ చేశారు. మద్యం, డ్రగ్స్ వల్ల ఎన్నో కుటుంబాలు చితికి పోతున్నాయని, మహిళల పై హింస అత్యాచారాలు పెరుగుతున్నాయ న్నారు. ఈ కార్యక్రమంలో




డిబిఎఫ్ నగర కన్వీనర్ ఉమక్క, మారెడుపల్లి మండల డిబిఎఫ్ అధ్యక్షురాలు బన్నమ్మ ,అనుష,భవాని తదితరులు పాల్గొన్నారు.

# బీమ్ కోరేగావ్ మహర్ వీరుల విప్లవ చరిత్ర

**- అంటరాని అమరవీరుల యుద్ధ స్ఫూర్తిదినం**

**- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 01, (తెలంగాణ పత్రిక):** భీమ్ కోరేగావ్ మహర్ వీరుల యుద్ధ స్ఫూర్తిదినాన్ని పురస్కరించుకొని బుధవారం ప్రజ్ఞాపూర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ఆద్వర్యంలో మహర్ విరులకు విప్లవ జోహర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ కులతత్వానికి వ్యతిరేకంగా 500 మంది మహర్ సైనికులు 1818 జనవరి 1 న పీష్వా సైన్యంతో పొరాడి విజయం సాదించిన రోజును బాబా సాహెబ్ శౌర్యదినంగా ప్రకటించిన రోజన్నారు. మన భారతదేశంపై దాడి చేసిన



ఆంగ్లేయుడ్ని ఉద్దామ్ సింగ్ ప్రాణాలు తీసి పాతరెస్తే అదే సమయంలో మన దేశంలోని అగ్ర వర్ణ పీష్వాలు మన దేశ మూలవాసులైన అంటరాని ప్రజలపై దాడిచేస్తే దాడి చేసిన వార్ని భీమాకోరేగామ్ లో అదే విధంగా పాతరేసిన మహర్ ల చరిత్ర మరువలేనిదన్నారు. బహుశా మహర్ ల యుద్ధ స్ఫూర్తిని తెలుసుకొని కాళోజీ కవి ప్రాంతేతరులు దోపిడీ చేస్తే ప్రాంతం బయటకు తరిమి కొట్టు.. ప్రాంతం వాడే మనల్ని దోపిడీ చేస్తే .. ప్రాంతంలోనే పాతిపెట్టు అన్నాడన్నాడు. మహర్ వీరుల యుద్ధ స్ఫూర్తితో బహుజనులు ముందుకు సాగుతూ నీళ్ళు, నిధులు, నియామాకాలలో జనాభా ప్రాతిపదికన వాటాను సాదించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు చంద్రం, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ: భక్తులకు ఇబ్బందులు లేకుండా పటిష్ఠ

**భద్రత: %న్రాఖీవేములవాడ జనవరి 01 తెలంగాణ దినపత్రిక** ఎస్పీఎఫ్ ఎస్ఐ తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో వేములవాడ రాజన్న ఆలయంలో సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎస్పీఎఫ్ సిబ్బంది పటిష్ఠ భద్రతను నిర్వహిస్తున్నారు. భక్తుల రద్దీ నేపథ్యంలో ఎస్పీఎఫ్ అదనపు భద్రత సిబ్బంది కూడా ఏర్పాటు చేసుకుని విధులు నిర్వహిస్తున్నారు. భక్తులకు విలువైన సమాచారాన్ని సైతం అందిస్తూ భక్తులకు శీఘ్రంగా దర్శనమయ్యే విధంగా పని చేస్తున్నారు.



# రాజన్నను దర్శించుకున్న ఎస్పీ అఖిల్ మహాజన్ దంపతులు

**వేములవాడ జనవరి 01తెలంగాణ దినపత్రిక** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామివారికి ఇష్టమైన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి దర్శనం తర్వాత ఎస్పి అఖిల్ మహాజన్ దంపతులను అద్దాల మండపంలో అర్చక స్వాములు, వేద పండితులు ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. వారి వెంట ఆలయ అధికారులు, ఎస్పీఎఫ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.



# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ భాస్కర్





**హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 01(తెలంగాణ పత్రిక)** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బోడ యుగంధర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని హన్మకొండ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అలాగే వినయ భాస్కర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలోబి ఆర్ ఎస్ పార్టీ 66వ డివిజన్ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్ వీరితో పాటు పార్టీ సీనియర్ నాయకులు గిన్నారపు రవీందర్, మేకల యుగంధర్, 66 వ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు వల్లాల శ్రీకాంత్ గౌడ్, పుల్ల నరేష్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో రోడ్డు భద్రత ఉత్సవాలు

**వేములవాడ జనవరి 01తెలంగాణ దినపత్రిక** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని బస్ డిపో ఆవరణలో రోడ్డు భద్రత మాస ఉత్సవాలను ఎంవీఐ వంశీధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భద్రత మాస ఉత్సవాలను పురస్కరించుకొని జనవరి ఒకటో తేదీ నుంచి 30వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు చేపడతామన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆర్టీసీ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం శ్రీనివాస్, తదితరులు




# మాజీ మంత్రి హరీష్ రావు కు వెంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని అందజేసిన ప్రతాపరెడ్డి

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 01, (తెలంగాణ పత్రిక):** తెలంగాణ రాష్ట్ర మాజీ ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావును బుధవారం గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాపరెడ్డి హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి హరీష్ రావును కలిసి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



# తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సీఎం కప్2024 -2025 తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలు

**-క్రీడాకారులను అభినందించిన జిల్లా క్రీడల అధికారి తులా రవి**

**ఏటూరునాగారం(ములుగు) జనవరి01 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:** సీఎం కప్ 2024 హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ములుగు జిల్లా క్రీడాకారులు రెండు బ్రాంచ్ మెడల్స్ గెలుపొందారు. అండర్ 20 విభాగంలో జావెలిన్ త్రో లో పి. నిహారికషాట్ పుట్ జి వరుణ్ బ్రాంచ్ మేడం గెలుపొందడం జరిగినది. ఈ క్రీడాకారులను ములుగు జిల్లా క్రీడల అధికారి తుల రవి , జిల్లా అథ్లెటిక్స్ కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, కోచ్ లు /మేనేజర్స్ ఆదినారాయణ, రాజు, కుమారస్వామి,




దేవేందర ,లావణ్య కుమారి, వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్ లు, అధికారు లు తదితరులు అభినందించడం జరిగినది.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 01, (తెలంగాణ పత్రిక):** హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లో సిఎం నివాసంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండారు శ్రీకాంత్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి



నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీకాంత్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమై గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై, నియోజకవర్గంలో చోటు చేసుకున్న పలు అంశాలపై, గజ్వేల్ ప్రాంతంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించారు.

# సౌత్ ఇండియా షాపింగ్ మాల్ పై ఎనిమిది మంది పేకాట రాయుళ్ల అరెస్టు....

**నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి జనవరి 01** తప్పించుకున్న నలుగురు పేకాట రాయుళ్లు నిజామాబాద్ నగరం కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ పై అంతస్తులో పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఒకటవ టౌన్ పోలీసులు 9 మందిని పట్టుకొని వారినుంచి రూ. 40,000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు






చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. మరో నలుగురు తప్పించుకున్నారని సమాచారం.

# .సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి. కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు..

**తెలంగాణ పత్రిక** వలిగొండ మండలం జనవరి ఒకటి. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని తుర్కపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పలుసం సతీష్ గౌడ్ మరియు వలిగొండ మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గరిసే రవి. ఈరోజు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో సీఎం రేవంత్ రెడ్డిని కలసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపినారు



# అండర్ ట్రయిల్ ఖైదీలలో పరివర్తన రావాలి

**క్షణికావేశంతో చేసిన తప్పులకు**
**కుటుంబాలు బలౌతున్నాయి**
**ఖైదీల మానసిక ఉల్లాసానికి కలర్ టి.వి**
**బహుకరణమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి జనవరి 01**అండర్ ట్రయిల్ ఖైదీలలో మానసిక పరివర్తన ఆవశ్యకత ఎంతైనా ఉందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారుక్షణికావేశంతో చేసిన తప్పులతో వారి వారి కుటుంబాలు బలౌతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారునూతన సంవత్సర వేడుకల్ని పురస్కరించుకుని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వినూత్న ప్రక్రియకు తెర లేపారు.ఎటువంటి హంగులు, ఆర్భాటాలు లేకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్మాహించేందుకు రూట్ మ్యాప్ రూపొందించి అమలు పరచడంతో పాటు నూతన సంవత్సర వేడుకలు సమజాభివృద్ధికి దోహద పడేలా ఉండాలన్న సందేశాన్ని ఈ సంవత్సరం ప్రారంభంరోజున ఆయన పంపారు.నూతన సంవత్సర వేడుకల్ని పురస్కరించుకుని బుధవారం ఉదయం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోని జైల్ ను సందర్శించారుఅక్కడ ఆయన అండర్ ట్రయిల్ ఖైదీలతో కలసి సహపంక్తి అల్పాహారం తీసుకున్నారుఅనంతరం వారి వారి జీవిత విశేషాలను తెలుసుకుంటూనే వారిలో పరివర్తనకు తీసుకు రావాల్సిన మార్పులపై వారికి ఉద్బోధించారుచిన్న చిన్న తప్పులకు కుటుంబాలకు దూరమై ఒంటరి జీవితం అనుభవిస్తున్న తీరును విశ్లేషించారుఅటువంటి



సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవడంతో పాటు మీరుఅనుభవించిన,అనుభవిస్తున్న దుర్భర పరిస్థితులు సమాజానికి తెలియజేయాలన్నారుతద్వారా మీతో సమాజంలో ఒక మార్పు తీసుకు రావొచ్చని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హితవు పలికారు

**సబ్ జైల్ కు కలర్ టి.వి**

ఇదిలా ఉండగా తమతో కొత్త సంవత్సరం ప్రారంభం రోజున జైలును సందర్శించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఖైదీలు తమ సాధక బాధకాలను చెప్పుకున్నారుమాకు ఆహ్లాదాన్ని అందించడం కోసం కలర్ టి.వి కావాలని వారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని అభ్యర్దించారుఅడిగిందే తడవుగా తాను వ్యక్తిగతంగా సబ్ జైలుకు టి.వి అందిస్తానని హామీ ఇచ్చారు.

**మైనారిటీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి**

మైనారిటీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు

మైనారిటీ విద్యార్ధులు ఉన్నత శిఖరాలను అందుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.అందులో మైనారిటీలకు చెందిన బాలికల సంక్షేమం కోసం అంకిత భావం తో పనిచేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

నూతన సంవత్సరం ప్రారంభంరోజును పురస్కరించుకుని కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ లతో కలసి కోదాడ పట్టణంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలతో పాటు,జూనియర్ కళాశాలను ఆయన సందర్శించారుఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ఉత్తమ్



దంపతులు సహపంక్తి బోజనం చేశారుఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్ ఆశయాలపై ముఖాముఖీ అడిగి తెలుసుకున్నారు

నేటి వ్యవస్థలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సవాళ్ళను ఆయన అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా విద్యార్థులు తాము మౌలిక సదుపాయాలు లేక పడుతున్న ఇబ్బందులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఏకరువు పెట్టుకున్నారుపోటీ పరీక్షల కోసం అవసరమైన అదనపు పుస్తకాలను అందించడంతో పాటు సురక్షితమైన త్రాగునీటిని అందించడానికి అవసరమైన ఆర్.ఓ ప్లాంట్ ఏర్పాటు,డిజిటల్ తరగతుల ప్రారంభం వంటి విద్యార్థుల అభ్యర్ధనలను సత్వరవే పరిష్కరిస్తామన్నారుకాగా నూతన సంవత్సరం తొలి పొద్దుట తమ చెంతకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,స్థానిక శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతీ లు రావడంతో విద్యార్థులు ఎంతగానో పరవశించి పోయారు.విద్యార్థులతో మమేకం కవాడమే కాకుండా వారి భవిష్యత్ దిశా-దశలను మార్గదర్శనం చేసిన తీరుతో విద్యార్థిలోకం ఆనందోత్సాహాలతో తెలిపోయింది .

**ఇది మరచిపోలేని ఘట్టం:మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

నూతన సంవత్సరం ప్రారంభంరోజున ఇటు విద్యార్థులతో పాటు అటు అండర్ ట్రయల్ ఖైదీలతో జరుపుకోవడం మరపు రాని ఘట్టంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివర్ణించారు.కుటుంబాలకు దూరంగా ఉంటూ వసతిగృహాలలో విద్యబ్యసిస్తున్న విద్యార్థులతో పాటు క్షణికావేశంలో జరిగిన తప్పులతో కుటుంబాలకు దూరంగా ఉంటున్న అండర్ ఖైదీలను ఇలా కలుసుకుంటే వారిలో మానసిక ధైర్యం పెంపిందించాడనికి దోహదపడుతుందన్నారు.

## ప్రెస్ క్లబ్ లో న్యూ ఇయర్ సెలబ్రేషన్



**నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి జనవరి 01**నిజామాబాద్ నగరంలోని ప్రెస్ క్లబ్ లో బుధవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. అధ్యక్షుడు రామకృష్ణ,సెక్రటరీ శేఖర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.ప్రతి ఒక్కరికీ కేక్ తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ.. జిల్లా జర్నలిస్ట్ సభ్యులు ప్రజల కోసం కష్టపడి అందరికీ వార్తలు తెలుపుతూ ఉంటారు.వారికి వారి కుటుంబ సభ్యులందరు ఆయురారోగ్యాలతో చల్లగా ఈ నూతన సంవత్సరం ఉండాలని తెలిపారు.

**ఎంపిని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

## కరాటే మాస్టర్ శ్రీకాంత్,గోపి



దుబ్బాక ప్రతినిధి,జనవరి01(తెలంగాణ పత్రిక):
హైదరాబాద్ తన నివాసంలో నాగూర్ కర్నూల్ ఎంపీ మల్లురవిని బుదవారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్, దుబ్బాక మునిసిపల్ యూత్ ఉపాధ్యక్షులు కడవేరుగు గోపిలు కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## భక్త జనసంద్రంగా.. వర్గల్ శ్రీవిద్యాధరి క్షేత్రం..

**- వేలాదిగా తరలివచ్చిన భక్తజనం**
**- క్రిక్కిరిసిపోయిన ఆలయాల సముదాయం**
**- సిద్ధాంతి చంద్రశేఖరశర్మ నేతృత్వంలో**
**భక్తులకు మహా ప్రసాదం అందజేత**



**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 01, (తెలంగాణ పత్రిక):** తెలంగాణ జిల్లాల్లో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న వర్గల్ శ్రీవిద్యాధరి క్షేత్రం ఆంగ్ల నూతన సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం భక్తులతో క్రిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన భక్తులు శ్రీవిద్యాదరి క్షేత్రంతో పాటు శ్రీలక్ష్మీ గణపతి, శ్రీశనీశ్వర క్షేత్రం, శ్రీచంద్రమౌళీశ్వర, శ్రీసుబ్రహ్మణ్య, శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయాలను దర్శించుకున్నారు. కాగా భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముందస్తు ఏర్పాట్లు చేయగా, క్షేత్ర వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో భక్తులకు మహా ప్రసాదం అందజేశారు. అలాగే భక్తులు తమ చిన్నారులకు అక్షర స్వీకార%శీ% చేయించుకోవడంతో పాటు శని క్షేత్రంలో స్వామివారికి తైలాభిషేకం చేశారు. తెల్లవారుజామున ప్రారంభమైన భక్తుల రద్దీ రాత్రి వరకు కొనసాగింది. వేలాదిగా తరలివచ్చిన ప్రజలతో ఆలయ ప్రాంగణం మొత్తం భక్తజన సందోహంతో జనసంద్రంగా మారి కిటకిటలాడింది.



## ఆహా గోలీసోడా ప్యాకెట్ బాటల్స్ ప్రారంభం

**- యువత వ్యాపారంలో రాణించాలి**
**- బ్యాంకు మేనేజర్ కిషోర్ పసునూరి**

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 1, (తెలంగాణ పత్రిక):**యువత వ్యాపారంలో రాణించాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కిషోర్ పసునూరి అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధి ప్రజ్ఞాపూర్లోని ఆహా గోలి సోడా వారు నూతనంగా తయారు చేస్తున్న గోలి సోడా ప్యాకెట్ ఫ్రెండ్లీ బాటిల్స్ లాంచ్ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ కిషోర్ పసునూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత వ్యాపారంలో రాణించాలని ఆహా గోలి సోడా వినియోగదారుల మన్నన పొందుతూ గత సంవత్సర కాలంగా గోలి సోడా వినియోగదారుల మనసు దోచుకుందని ఆహా గోలి సోడా




యాజమాన్యాన్ని అభినందించారు. ఇదే స్ఫూర్తితో ఈ వ్యాపారాన్ని కొనసాగించి అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బేతెస్థ చర్చ్ ఖాసీంపేట లో నూతన సంవత్సర ఆరాధన

**- బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు**
**బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 01 (తెలంగాణ పత్రిక ):** స్థానిక ఖాసీంపేట 4వ వార్డు సూర్యాపేట బేతెస్థ ప్రార్ధన మందిరం నందు బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్- కరుణ శ్రీ (హెప్సిబా ) ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర ఆరాధనా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్విట్స్, అరటి పండ్లు పంచిపెట్టినారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్




ప్రజలందరికి, భక్తులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యేసు క్రీస్తూ ఆశీస్సులతో 2025 లో సుఖసంతోషాలతో,ఉండాలని భక్తులను దీవించారు. ఈ కార్యక్రమం లో మీసాల తీతు, శీలం రామన్న ,యడవెల్లి యేసుపాదం,ఆదిమాళ్ళ బాబు, మామిడి వెంకన్న, మామిడి కిరణ్,రామకృష్ణ, సుధాకర్, వెంకన్న, చందర్ రావు తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి కీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

**- బిషప్ దుర్గం ప్రభాకర్**
**జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 01(తెలంగాణ పత్రిక )** :సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ సూర్యాపేట యం. ఎల్. ఏ. క్యాంప్ కార్యాలయంలో మధ్యాహ్నం



ప్రేమ పూర్వకంగా మాజీ మంత్రి,సూర్యాపేట యాట్రిక్ శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి నీ కలిసి పుష్ప గుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు

**-ఎం, ఐ వి,వాసు దేవారావ్**
**-సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు**
**-ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరగవు**

**పెబ్బేరు జనవరి01 ( తెలంగాణ పత్రిక)**పెబ్బేరు మున్సిపల్ పట్టణంలో జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా, రహదారి భద్రతా నిబంధనలు పాటించి ప్రమాదాలు నివారించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వాసు దేవారావ్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు కార్యక్రమాన్ని పురస్కరించుకుని బుధవారం పెబ్బేరు పట్టణంలోని వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.వి.ఐ మాట్లాడుతూ,సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, హెల్మెట్ను తప్పనిసరిగా ధరించాలని, సీట్ బెల్టు పెట్టుకోవాలని వాహనదారులకు అవగాహన



కల్పించారు. వాన దారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవన్నారు. ఎవరైనా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు తప్ప ఉన్నారు. అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడపవద్దన్నారు.కార్యక్రమంలో వాహనదారులు మరియు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి శుభాకాంక్షలు వెల్లువ

**దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు**

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 01:**నూతన సంవత్సర సందర్భంగా వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ తాళ్ళ వెంకటేశ్వర్లు బుదవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఈ ఏడాది ప్రతి ఒక్కరికి కోరికలు లక్ష్యాలు నెరవేరాలని ఆకాంక్షించారు.ఈ



కార్యక్రమంలో శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్తలు పెరుమళ్ళ జోజి అవిరెండ్ల సతీష్ వాకిటి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

హనుమకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 01(తెలంగాణ పత్రిక)హన్మకొండ ప్రజా భవన్ లో నేడు బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు బంక సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర-2025 క్యాలండర్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, నాయకులు కోన శ్రీకర్, బొజ్జ సమ్మయ్య యాదవ్, బంక చంద్ర శేఖర్, రాజేశ్వరి , ఇందిరకాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మగౌరవం కోసం తిరుగుబాటు

**-భీమా కోరేగామ సంగ్రామం!.**
**-అంటరాని వారి ఆత్మగౌరవ పోరాటం!**
**-డిబిఎఫ్ నాయకులు చుంచు రాజేందర్, నరేష్!**

హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 01(తెలంగాణ పత్రిక)మహారాష్ట్ర పూణే పట్టణం లోని భీమా నదిపై 1818 లో ఫిష్వా బ్రహ్మణ సామ్రాజ్య సైనికులు 28000 మందిని, కేవలం 500 మంది మహార్ రెజమెంటల్ సైన్యం 12 గంటల కాల వ్యవధిలో మట్టి కరిపించి బొంద పెట్టి బ్రాహ్మణ సామ్రాజ్యాన్ని బద్దలుకొట్టిన యుద్ధ గాధ మన భీమా కోరేగాం దళిత మృత వీరుల చరిత్ర, అంటరాని వారి ఆత్మగౌరవం బానిసత్వం పై తిరుగుబాటని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, జిల్లా కార్యదర్శి సిహెచ్ నరేష్ కొనియాడారు.బుధవారం దేవన్నపేట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భీమా కోరేగాం దళిత మృత వీరులకు నివాళులు అర్పించి, మహార్ సైనికుల చరిత్రను కొనియాడారు.ఈ సందర్భంగా రాజేందర్, నరేష్ మాట్లాడుతూ భీమా నది ఒడ్డున కోరే గాం లో జరిగిన యుద్ధ తంత్రాన్ని తెలుసుకున్న భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతి సంవత్సరం జనవరి 1 న భీమా కోరేగాం మహార్ మృత వీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించి, వారి త్యాగాలను దేశ




ప్రజలకు వివరించి వెలుగులోకి తెచ్చాడని అన్నారు.నేటికి భీమా కోరేగాం చరిత్ర 2007 సంవత్సరాలు కావస్తున్న వారి చరిత్ర రోజు రోజుకు యుద్ధ గాధలుగా చేప్పుకోవడం దేశంలో అంబేద్కర్ వారుసులకే సాద్యమని అన్నారు.మనిషిని మనిషిగా చూడ నిరాకరించిన ఈ (బ్రహ్మణ) మానవ సమాజంలో కులాలపై,అంటరానితనం, అవమానాలు, దాడులు,దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు జరుగుతున్న సందర్భంలో ఆత్మగౌరవం కోసం తిరుగుబాటును కొనసాగించి హక్కులను సాధించుకోవాలన్నారుఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాధి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవిందర్, డిబిఎఫ్ నాయకులు చుంచు ప్రశాంత్, కుమారస్వామి, రంజిత్, రాజు, పౌలు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# దళిత,గిరిజనులకు రక్షణ కరువు



తెలంగాణ రాష్ట్రంలో దళిత, గిరిజనులకు రక్షణ కరువైనది. అందుకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ 2024 వార్షిక నివేదిక సాక్ష్యం గా నిలుస్తుంది. 2023 సంవత్సరంలో పోలీస్ వార్షిక నివేదిక ప్రకారం 1872 ఎస్సీ, ఎస్టీ అత్యాచారా నిరోధక చట్టం కింద కేసులు నమోదు కాగా ఈ ఏడాదిలో వాటి సంఖ్య 2257 పెరిగింది. పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కని సంఘటనలు ఇంతకు రెండింతల వుంటాయి.నిత్యం ఎదో ఒక చోట దళిత,గిరిజను లపై అత్యాచారాలు, కుల దురంహంకార హత్యలు, కుల దూషణలు, భూఅక్రమణలు, దేవాలయాల ప్రవేశ నిరాకర ణలు చేస్తు అవమానాలకు గురి చేస్తున్నారు. దొంగతనాల పేరుతో పోలీసులే ఎస్సీ,ఎస్టీ లను లాకప్ చిత్ర హింసలకు గురి చెస్తున్నారు. ఎస్సీ,ఎస్టీ ల పై దాడులను అరికట్టాలని, నిందితుల పై కఠిన చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ కమిషన్,జాతీయ ఎస్టీ కమిషన్ లు, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ నిత్యంపర్యవేక్షిస్తున్న, చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తున్న ప్రభుత్వ,పోలీసు యంత్రాంగానికి చెవికెక్కడం లేదు.రాష్ట్రంలో జరిగినకొన్ని సంఘటనలు పరిశీలిస్తే చైతన్య వంత సమాజంగా ప్రచారంలో తెలంగాణాలో అమానవీ యమైన సంఘటనలు పెరిగిపోతున్నాయి.రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి మహబుబ్ నగర్ లోని నారయణపేట జిల్లా కృష్ణ మండలం లోని మూడుమ్మాల్ గ్రామంలో దళితుడైన ఒబులేష్ తన పెండ్లిని గ్రామస్తులు అందరు వేడుకలు జరుపుకునె యోగెంద్ర స్వామి అలయంలో నిశ్చయించుకొని బంధువు లందరికి ఆహ్వానించుకొని పెండ్లి చెసుకొవడానికి గుడిలోకి వెళ్ళగా పూజారి ప్రభుత్వ ఉద్యోగి చక్రపాణి గుడికి తాళం వేసుకొని పెండ్లిని అడ్డుకున్నారు.అదే అవమానంతో కుమి లిపొయి గుడిబయట పెండ్లి చేసుకొవాల్సిన పరిస్థితి దాపురించినది. నిందితుడిని అరెస్టు చెయడానకి దళిత సంఘాలు జెఎసిగా ఏర్పడి పోరాటం చేయాల్సి వచ్చినది.చివరకు రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య బృందం గ్రామాన్ని సందర్శించి పౌర హక్కుల దినొత్సవా న్ని నిర్వహించి దళితులను అలయ ప్రవేశం చెయించాల్సి వచ్చినది.మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గం లోని తన ఫామ్ హజ్ పక్కనే మర్కుక్ లో మోడల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కూత వేటు దూరంలోని శివారు వెంకటాపూర్ లో గ్రామ దేవతల పండుగ,నూతన దుర్గమాత దేవాలయం ప్రారంభ వేడుకలలో దళితుల బొనాలను సమర్పించ కుండా దళితేతరులు అడ్డుకున్నారు. వివక్ష,అవమానానికి గురైన దళిత మహిళలు బొనాలను కాలువలో వెయాల్సి వచ్చినది.వివక్ష పాటించిన వారిపై కేసులు నమోదు చేయడంలో మోడల్ పోలీసులు సైతం నిర్లక్ష్యం, వివక్షతను ప్రదర్శించారు.మెదక్ జిల్లా మనొహరబాద్ మండలం గౌతొజిగూడ గ్రామానికి చెందిన శంకరయ్య, లక్ష్మి కుమారులు ఉన్నత చదువులు చదువుకొని ప్రవెట్ ఉద్యోగాలు చేస్తు డప్పు కొట్టాడాన్ని నిరాకరించినం దుకు అర్జున్,చంద్రంల కుటుంబాన్ని సామాజిక బహిష్కరణ చేసి తమ ఆదేశాలను దిక్కరిస్తే 50 వేల జరిమాన విధిస్తామని గ్రామ పెద్దల ముసుగులో అధిపత్యా న్ని చాటారు.నిందితులను కఠినంగా శిక్షించాలని భాధితులకు రక్షణ కల్పించాలి హైకోర్టు సైతం ఆదేశించినది.భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట దళిత ఎస్.ఐ శ్రీరాముల శ్రీనివాస్ పై పై అధికారుల కుల వేధింపులకు ఆత్మహత్య చేసుకొని బలిఅయ్యాడు.ఇటివల ఇబ్రహీం పట్నం మండలం రాయపొల్ గ్రామానికి చెందిన దళితుడైన బండారు శ్రీకాంత్ అదే గ్రామానికి చెందిన తన క్లాస్ మెంట్ బిసి అమ్మాయి పొలీస్ కానిస్టేబుల్ అయిన నాగమణిని ప్రేమ, కులాంతర వివాహం చేసుకున్నారు. తక్కువ కులం వాడిని పెండ్లి చెసుకుంటావా అని తన తమ్ముడే అత్యంత దారుణంగా హత్య చెశాడు. ఇటివల మరో సంఘటన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగినది.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోని తుక్కు గూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యా యులు దళితుడైన రాములు సార్ కాలు ఎనిమిదొవ తరగతి చదువుతున్న అయ్యప్ప మాల వేసుకున్న విద్యా ర్ధికి తగిలినదని అయ్యప్ప స్వాముల తమ నిష్ఠను వదిలి పాఠశాలలోకి వచ్చి దాడికి పాల్పడ్డారు.అంతటితో ఆగకుండా విద్యా బుద్దులు నేర్పే ఉపాధ్యాయుడితో విద్యార్ధి కాల్లు మొక్కించి క్షమాపణలు చెప్పించి ఆవమాన పర్చారు.కుల దురంహంకారానికి దళితులు సమిధలవుతున్నారు.కుల నాగు కాటుకు బలవుతున్నారు. తెలంగాణా పోలీస్ వార్షిక నివేదిక ప్రకారమే బాధితులలో 82 శాతం కేసులలో 18 సంవత్సరాల లొపు మైనర్ లే అంటె దళిత,గిరిజన బాలికల పై అత్యాచారాలు నిత్యకృత్యంగా సాగుతున్నాయని చెప్పక తప్పదు.అత్యాచా రాలకు పాల్పడుతున్న నిందితులకు 41 సిఅర్పిసి ప్రకారం పోలీసులు స్టేషన్ బెయిల్ ఇస్తుండటంతో ఎస్సీ ఎస్టీ ల పై దాడులు మరింత పెరుగుతు న్నాయి.నిందితులకు శిక్షలు రెండు శాతం దాటడం లేదు.పోలీస్ ల వార్షిక నివేదిక ప్రకారమే కేవలం 17 కేసులలో 20 మంది నిందితులకు మాత్రమే జీవిత శిక్ష పడింది.న్యాయ స్థానాలలో కేసులను రుజువు చెయించడంలో ఎస్సీ,ఎస్టీ కోర్టుల పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు పట్టించుకొవడం లేదు.

బాధితులకు అందని నష్టపరిహారం.

ఇక బాధితులకు ఎస్సీ,ఎస్టి అత్యాచారాల నిరోధక చట్టప్రకారం అందించాల్సిన తక్షణ సహయం, నష్టపరి హారం,పునరా వాసం కల్పించడంలో అంతులేని నిర్లక్ష్యంకొనసాగుతుంది. తెలంగాణ పోలీస్ వార్షిక నివేదిక ప్రకారం ఈ సంవత్సరంలో 2257 కేసులలో కేవలం766 మంది బాధితులకు మాత్రమే పాక్షికంగా నష్టపరిహారం అందినది.ఇక పునరావాసం కల్పించడం మరిచారు. నష్టపరిహారం అందించాలని హైదరాబాదు ప్రజాభవన్ లో జరుగుతున్న సియం ప్రజావాణిలో బాధితులు దరఖాస్తులు పెట్టుకొ వాల్సిన పరిస్థితి.ప్రజావాణి అధికారులు స్పందించి నష్టపరిహారం చెల్లించాలని నగరంలోని బేగంపేట పొలీస్ స్టేషను పరిధిలోని రసూల్ పురా, అన్నానగర్ కు చెందిన యాదమ్మ అనె బాధితురాలకు ప్రొసిడింగ్ ఇప్పించి నెలలు గడుస్తున్న నిధులు లేవని దళిత అభివృద్ధి, ఆర్ధిక శాఖలు చేతులె త్తెశాయి.యాదమ్మ లాంటి వేల మంది ప్రభుత్వం నుండి అందాల్సిన ఆర్ధిక సహయం కోసం ఎదురు చూపులు చూడాల్సిన పరిస్థి తి.రాష్ట్ర హెూం శాఖ, దళిత అభివృద్ధి శాఖను చూస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి తన ప్రజా పాలనలో ఏడాదిలో ఒక్కసారైన ఎస్సీ,ఎస్టీ ల రక్షణల పై సమీక్షించిన దాఖాలు లేవు.కొత్త సంవత్సరంలో నైన ఎస్సీ,ఎస్టీ హైపవర్ కమిటి చైర్మన్ అయిన ముఖ్యమంత్రి ఎస్సీ, ఎస్టీ చట్ట ప్రకారం హైపవర్ కమిటి సమావేశం నిర్వహించి ఎస్సీ,ఎస్టీల పై అత్యాచారా లకు అడ్డుకట్ట వేసి 75 ఏళ్ళ భారత రాజ్యాంగ స్ఫూర్తితో సమాజంలో సమానత్వం, గౌరవం, రక్షణ సామాజిక న్యాయం అందించాల్సిన అవసరం వుంది.ఇటివల ముగిసిన లోకసభ సమావేశంలో ప్రవేశ పెట్టిన పార్లమెంటు స్టాండింగ్ కమిటి సైతం ఎస్సీ, ఎస్టీ లపై నేరాలను ఆరిక ట్టడం లో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమౌతున్నాయని స్పష్టం చేసింది.నిర్దిష్ట చర్యలు తీసుకుని ఎస్సీ, ఎస్టీ లకు రక్షణ కల్పించాలనె పార్లమెంటు స్టాండింగ్ కమిటీ సూచనలు పరిగణలోకి తీసుకొని ఎస్సీ,ఎస్టీ లకు రక్షణ కల్పించాలి.

## షిఫా హెర్బల్ ఆయిల్ బ్రాంచ్ ఓపెనింగ్



వేములవాడ జనవరి 01 తెలంగాణ దినపత్రిక: నీలగిరి ఆకులు మరియు అనేక రకాల మూలికల తో తయారుచేసిన షిఫ కంపెనీకి సంబంధించిన హెర్బల్ ఆయిల్ అనేక రకాల వ్యాధులకు చికిత్స కొరకు ప్రత్యేకంగా ఆయిల్ తయారు చేశారు.. జుట్టు రాలడం, అస్తమా, కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పులు, కాళ్ల నొప్పులు, షుగర్ గారికి ప్రత్యేకంగా 15 రకాల వ్యాధులను నయం చేస్తుందని దీనికి సంబంధించిన డీలర్ పేర్కొన్నారు.. ప్రొప్రైటర్ గంగాధర్ వేములవాడలో దీనికి సంబంధించిన బ్రాంచ్ ను ఈరోజు కంపెనీకి సంబంధించిన వారి ఆధ్వర్యంలో ఓపెనింగ్ చేశారు..

## రామాలయంలో కాసుల బ్రదర్ చే మొక్క నాటిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య



నర్సంపేట జనవరి 1( తెలంగాణ పత్రిక ప్రతినిధి):వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పెద్ద కొర్పోల్ గ్రామం వాస్తవ్యులు కాసుల రాజనారాయణ చారి జన్మదిన సందర్భంగా వారి చేతుల మీదుగా పెద్ద కొర్పోల్ గ్రామంలోని రామాలయం ఆవరణలో వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య వాటర్ ఆపిల్ మొక్క నాటడం జరిగింది.

ఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ... మానవ పశుపక్షజాతులకు చెట్లే జీవనాధారం. పర్యావరణం పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి చెట్లను పెంచడం వల్ల గాలి నీడ ఫలములు అందిస్తాయన్నారు. కాసుల బ్రదర్ చే మొక్క నాటిన శుభ సందర్భంలో నేను చేసే సామాజిక సేవను గుర్తించి నాకు శాలువాతో సత్కరించి అభినందించి శ్రీమద్భగవద్గీత బుక్ గిఫ్టుగా ఇచ్చినం దుకు ధన్యవాదాలు. ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు పిల్లాపాపలతో నిండు నూరేళ్లు కలిగి ఉండాలని భగవంతుని వేడు కొని రాజాకు జన్మదిన శుభాకాంక్షలు. అట్లాగే ప్రజలందరకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన విజయ మార్ట్ ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట జనవరి 1( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణం లోని 19వ వార్డులో నూతనంగా విజయ మార్ట్ షాపును పెట్టిన సందర్భంగా నూతన షాపును రిబ్బన కట్టింగ్ చేసి ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా ప్రతినిధి: జనవరి 01 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు ఆదేశించారు. బుధవారం సంగెం మండలం పల్లరుగూడ గ్రామంలో, చెన్నారావుపేట మండలంలోని చెన్నారావుపేట, జీడిగడ్డ తండా, కొనాపురం గ్రామాల్లో నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా సర్వే సిబ్బందితో మాట్లాడారు. యాప్ లో ఏమైనా సమస్యలు వస్తున్నాయా ? అని అడిగారు. యాప్ లోని కాలాంశాల ప్రకారం వివరాలను నమోదు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జిల్లా మొత్తానికి 79 శాతం సర్వే నమోదైందని, సర్వే పూర్తయిన గ్రామాల సిబ్బందిని సర్వే పూర్తికాని గ్రామాలకు పంపి సర్వేను వేగంగా చేపట్టి గురువారం సాయంత్రం నాటికి ఎట్టిపరిస్థితుల్లోనూ వంద శాతం పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్తు సీఈఓ రామిరెడ్డి, ఎంపిడిఓ లు, తహసీల్దార్లు, సర్వే సిబ్బంది తదితరులు ఉన్నారు.



## నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న పీసీసీ సభ్యులు పెండెం రామానంద్

నర్సంపేట జనవరి 1( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణానికి చెందిన వల్లబ్ నగర్ ఎస్సీ కాలనీలోని సెవెంత్ డే అడ్వెంటిస్ట్ సంఘం చర్చిలో క్రైస్తవ సోదరి, సోదరమణుల సమక్షంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ గారు కేక్ కటింగ్ చేసి క్రైస్తవ సోదరీ సోదరమణులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది..ఈసందర్భంగా పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ని శాలువాతో సత్కరించిన క్రైస్తవ సోదరి సోదరమణులు..ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బీరం భరత్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి జన్ను మురళీ, మైదం రాకేష్, అంగోతు బాలు, ఏదరబోయిన



రాజేందర్, తాడబోయిన ప్రశాంత్, ముత్యాల రేవంత్, ఇస్లావత్ వీరన్న, తప్పేట్ల రాములు, మచ్చకంటి మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ పట్టుబడ్డ వాహనదారులు

### - ఎస్సై హరిప్రసాద్ రెడ్డి పోలీస్ సిబ్బంది



పెబ్బేరు జనవరి01 ( తెలంగాణ పత్రిక):పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు డిసెంబర్ 31 రాత్రి తమ ప్రతాపం చూపించారు. ముందుగానే ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి వార్తా పత్రికలు, సోషల్ మీడియా ద్వార పలు హెచ్చరికలు జారీ చేశారు. ఎవరైనా మద్యం త్రాగి వాహనాలు నడిపితే, చర్యలు తప్పవన్నారు. డ్రగ్స్ వంటి వాటి జోలికెళ్లినా కొరడా ఝుళిపిస్తామంటూ పోలీసులు సీరియస్ గా చెప్పారు. కానీ అసలే కొత్త ఏడాది రాబోతోంది. సందడి లేకుంటే ఎట్లా అనుకున్నారో ఏమో కానీ, 31 రాత్రి మద్యం త్రాగి బైక్స్, కార్లు నడుపుతూ వాహనదారులు పట్టుబడ్డారు.పెబ్బేరు మండల కేంద్రంలో డిసెంబర్31 మంగళవారం రాత్రి ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఇలా పెబ్బేరు పోలీసులు మాత్రం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ ఏమో కానీ, వారు టెస్ట్ రాసి పాసయ్యారని చెప్పవచ్చు. ఓపిక ప్రదర్శిస్తూ, మందు బాబులకు వారి తరహాలోనే సమాధానమిస్తూ, విధులు నిర్వర్తించారు.పోలీసులు పెద్ద ఎత్తున ఈ స్పెషల్ డ్రైవ్ లో పాల్గొన్నారు. మద్యం త్రాగి వాహనం నడిపితే, ఎదురుగా వచ్చే వారికి ప్రమాదం పొంచి ఉంటుందన్న ఆలోచన లేకుండా, హెచ్చరికలు జారీ చేసినప్పటికీ డ్రంక్ అండ్ డ్రైవ్ లో యువత పట్టుబడడం విశేషం.ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి అన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో వైభవంగా సాగిన పడిపూజ



నర్సంపేట జనవరి 1( తెలంగాణ పత్రిక ప్రతినిధి):నర్సంపేట పట్టణం యందు ఈరోజు జనవరి 1 2025 నూతన సంవత్సర పురస్కరించుకొని శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం నందు ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో పడిపూజ నిర్వహించగా దాత శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి సునంద దంపతుల కుటుంబ సభ్యులు పాల్గొనగా ఆలయ చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారి పంచలోహ విగ్రహాన్ని శిరస్సుపై ధరించి శరణు ఘోష కీర్తనలతో అభిషేకాలు చేయగా స్వామివారి ప్రసాదం మాలదార స్వాములకు భక్తులకు మహా అన్నదాన ప్రసాద వితరణ చేయడం జరిగింది. తదుపరి చైర్మన్ మాట్లాడుతూ శాలువా వస్త్రాలతో సన్మానించడం జరిగింది తదుపరి ఆల య సిబ్బంది నవంబర్ 14 నుండి డిసెంబర్ 26 వరకు పనిచేసిన సిబ్బంది కార్యవర్గానికి నూతన వస్త్రాలతో ఘనంగా సన్మానిస్తూ ఆలయ నూతన నిర్మాణానికి దాతలు సహృదయంతో ముందుకు రావాలని కోరారు పాల్గొన్న వారు ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా మాదారపు చంద్రశేఖరం శ్రీరాం ఈశ్వరయ్య చెకిలం కృష్ణమూర్తి దోమకుట్ల సదానందం దుబ్బ రమేష్ ఇరుకుల వీరలింగం భూపతి లక్ష్మీనారాయణ శ్రీరాముల శంకరయ్య బండారుపల్లి చెంచారావు పాలకుర్తి శ్రీనివాస్ వజినేపల్లి శ్రీనివాస్ శింగిరికొండ వేణుగోపాల్ పిన్న రామనాథం దొడ్డ వేణు మల్యాల రాజు భరత్ కార్తీక్ ఆకుల ప్రభాకర్ అనంతుల రాము శింగిరికొండ ఆండాలమ్మ, శింగిరికొండ రజని డాక్టర్ సీతల్ భద్రకాళి దేవస్థానం అర్చకులు రామకృష్ణ ఆలయ అర్చకులు దేవిష్ మీశ్రా బృందం గురుస్వాములు ఆలయ గుమస్తా దేశము శ్రీధర్ రాజు కళ్యాణ రాముడు భజన మండల బృందం వంటశాల బృందం మాలదర స్వాములు భక్తులు దాతల బంధుమిత్రుడు పలు గ్రామాల భక్తులు పాల్గొనగా ఆలయం కిక్కిరిసిపోగా అన్నదాన ప్రసార విత్తరణ వైభవంగా సాగింది.

## హెడ్ కానిస్టేబుల్ 'వెంకన్న'కు సేవా పథకం



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 1: మండలంలోని అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ పెండెం వెంకన్న పోలీస్ సేవ పథకానికి ఎంపికయ్యారు.ఈ మేరకు హెూం శాఖ ప్రత్యేక కార్యదర్శి రవిగుప్త, డిజిపి జితేందర్ లు ఉత్తర్వులు జారీ చేశారు. వెంకన్న ప్రస్తుతం నర్సింహుల పేట పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్నారు. వెంకన్న తన 35 సంవత్సరాల ఉద్యోగ సర్వీస్ లో ఉన్నతా ధికారుల నుంచి 45 రివార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ అవార్డుతో ఇది నిర్వహణలో మరింత బాధ్యత పెరిగిందన్నారు.ఆయనను సేవా పథకం వరించడంతో క్రమశిక్షణ విధినిర్వహణలో ఆయనకు ఆయనే సాటి అంటూ గ్రామస్తులు,ఈ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నూతన సంవత్సరం సందర్భంగా ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కి శుభాకాంక్షలు తెలిపిన కాంటెస్ట్ కార్పొరేటర్

హనుమకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 1 (తెలంగాణ పత్రిక):హనుమకొండ జిల్లా కాజీపేట మండలం 47 వ డివిజన్ లో నూతన సంవత్సర సందర్భంగా ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, సుజాత ని కలిసి శాలువా కప్పి పూల గుచ్ఛం అందించి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల విద్యాసాగర్, ఇమ్మడి బాబు, కాసర్ల నాగేష్, సత్య వరం మధుకర్, గంగుల రాజి రెడ్డి, చిన్న, మహిళా నాయకురాలు మద్దెల శోభారాణి, అర్చన, ప్రగతి, ఇమ్మడి నాగరాజు, సురేందర్, దేవర రమేష్, శివాజీ, సాయిరాజ్, మాచర్ల శేఖర్, సమ్మయ్య, ఇమ్రాన్, ప్రేమ్, మాస్ ప్రశాంత్, అఖిల్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగా అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అయ్యప్ప దీక్ష స్వాములకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిజేసిన చొప్పదండి మేడిపల్లి సత్యం....



తెలంగాణ పత్రిక జనవరి 01:గంగాధర మండలం లోని గట్టుబుత్కూర్ మాజీ సర్పంచ్ రొమాల రమేష్ గృహం నందు అయ్యప్ప స్వాములకి బీక్ష కార్యక్రమం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి అతిథిగా చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం హాజరు అయ్యారు కార్యక్రమంలో స్వాములకి బీక్ష వడ్డించి స్వాములకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు....

## సీనియర్ నాయకుడు సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో నర్సారెడ్డి జన్మదిన వేడుకలు



కుకునూరుపల్లి, జనవరి 01,(తెలంగాణ పత్రిక):కుకునూరుపల్లి మండలం చిన్న కిష్టాపూర్ గ్రామంలో బుధవారం సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సీనియర్ నాయకుడు సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి అభిమాన నాయకుడు నర్సారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఈ నెల 3న బహిరంగ విచారణ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



కొమురంభీమ్ ఆసిఫాబాద్ జనవరి01:తెలంగాణ పత్రిక:షెడ్యూల్డ్ కులముల ఉప వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమీషన్ ప్రతినిధి, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి డా. షమీమ్ అక్తర్ ఆధ్వర్యంలో ఈ నెల 3వ తేదీన ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బహిరంగ విచారణ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా (ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కుమ్రంభీం ఆసిఫాబాద్) ప్రజల అభిప్రాయాలను బహిరంగ విచారణలో స్వీకరించడం జరుగుతుందని, ఈ నెల 3వ తేదీ ఉదయం 11 గంల నుండి మధ్యాహ్నం 2 గం?ల వరకు జరుగనున్న బహిరంగ విచారణలో జిల్లాలోని అన్ని ఎస్.సి. కులాల సంఘాల ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ అమూల్యమైన అభిప్రాయాలు, వినతులు సమర్పించవచ్చని తెలిపారు.

## అన్నదానానికి మించినదానం మరొకటి లేదు

### -టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా (జనవరి 1) కొత్తగూడెం పట్టణ పరిధి విజయ విఘ్నేశ్వర దేవాలయంలో ప్రతి బుధవారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఆలయంలో అన్నదానం నిర్వహించే మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి నిర్విరామంగా కొనసాగిస్తున్న సభ్యులు సమాజంలో మరిన్ని సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయ విఘ్నేశ్వర భక్త బృందం కొదుమూరి శ్రీనివాస్,పల్లపోతు.సాయి, అనూప్ ఖండేల్ వాల్, కేతేపల్లి అరుణ్ కిషోర్, నుకల ప్రవీణ్, ఉప్పల శ్రీనివాస్, జయప్రకాష్,బొబ్బాల. వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి

నర్సంపేట జనవరి 1( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట పట్టణంలో సివిల్ సప్లై గోదాము ప్రాంగణంలో సివిల్ సప్లై హమాలీ కార్మిక సంఘం కె నర్సింగ్గం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా సివిల్ సప్లై హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ సిపిఎం రాష్ట్ర సమితి సభ్యులు పంజల రమేష్ బి కే ఎం యు జిల్లా కార్యదర్శి అక్కెపల్లి రమేష్ బీసీ హక్కుల సాధన సమితి సభ్యులు ఇల్లందుల సాంబయ్యలు పాల్గొనగా గుంపెల్లి మునీశ్వర్ మాట్లాడుతూ... గత అక్టోబర్ 4 2024 రోజున జేఏసీ ఆధ్వర్యంలో కమిషనర్ ముందు కార్మిక సంఘ నాయకులకు కూర్చొని చర్చలు జరపగా రేట్ల ఒప్పందం చేయడం జరిగింది కానీ రేట్లు పెంచిన జీవోను విడుదల చేయకుండా మూడు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు జీవో విడుదల చేయలేకపోవడం హమాలీ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చింది డిసెంబర్ 12 2024 రోజున కమిషనర్ కలిసి మాట్లాడినప్పుడు పది రోజులలో జీవో ఇస్తానని మాట చెప్పగా డిసెంబర్ 31 వరకు జీవో ఇవ్వలేదు ఇవ్వని ఎడల జనవరి ఒకటి రెండు 25 నుండి సమ్మె కొనసాగిస్తామని నోటీసు ఇవ్వడం జరిగింది డిసెంబర్ 31 వరకు జీవో ఇవ్వకపోవడం వలన ఈరోజు




సమ్మె కొనసాగించడం జరుగుతూ ఇప్పటికైనా గత ప్రభుత్వాలు స్పందించకున్నా ఉన్న ప్రభుత్వం జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎం మహేందర్ ఎం రవి టి కుమారస్వామి టి వీరస్వామి గౌర్రె కుమారస్వామి రాయరాకుల సతీష్ ఎం మహేందర్ కే మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మీర్‌పేట్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

### మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తులసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్

తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే మరియు మాజీ మంత్రివర్యులు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డిని బడంపేట్ 28వ డివిజన్ కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ లిసూర్ణగంటి అర్జున్ సత్కరించారు. శాలువాతో సత్కారం చేసి, 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో కలిసి కేక్ కట్ చేసి, పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, సూర్ణగంటి అర్జున్ స్థానిక ప్రజల సమస్యల పరిష్కారానికి మరియు డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తారని అభినందించారు. కొత్త సంవత్సరంలో కూడా ప్రజల సంక్షేమానికి తన సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు.పాల్గొన్న ప్రముఖులు:డివిజన్ అధ్యక్షులు బొట్టు వెంకటేష్ గౌడ్, కర్ణకోట నరేష్, అమడపురం రాజు గౌడ్, ఇంద్రకంటి శ్రీనివాస్ గౌడ్, కే. శ్రీహర్ష, నరిమళ్ల శ్రీనివాస్, పవన్ కుమార్, శివ, కిట్టు, శివాని రెడ్డి, అనిల్, గోపాల్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం



ఆనందభరిత వాతావరణంలో నిర్వహించబడింది. ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఇచ్చిన హామీకి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# మహాత్మా గాంధీ విగ్రహాన్ని పరిశీలించిన ఏఎస్పీ రాజేష్ మీనా

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 1:– న్యూ ఇయర్ వేడుకల్లో మహాత్మగాంధీ విగ్రహాన్ని అవమానపరిచేలా వ్యవరించిన ఘటనలో పోలీసులు కొంతమందిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు. నూతన సంవత్సరంలో ఎలాంటి అల్లర్లకు తావు లేకుండా సజావుగా సంతోషంగా జరుపుకోవాలని అని పోలీసులు పదేపదే తెలిపినప్పటికీ అనంతపేట గ్రామానికి చెందిన యువకులు నీలాయిపేట గ్రామంలోకి వెళ్లి తాగిన మైకంలో మహాత్మా గాంధీ విగ్రహానికి అవమానపరిచేలా బీడీ సిగరెట్టు ముక్కను విగ్రహం నోట్లో ఉంచడమే కాకుండా పక్కనున్న జెండాలను ధ్వంసం చేశారు. దాంతో ఆ అల్లరిమూకలపై కేసు నమోదు చేసి జ్యుడీషియల్ కి పంపినప్పటికి వాళ్ళని అదేరోజు వారికి బెయిల్ కూడా మంజూరు అవ్వడం గమనార్హం.



# ఓయూ డీన్ శ్రీరాములుకు గ్లోబల్ పవర్ లీడర్ అవార్డు



ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగానికి చెందిన డీన్ డీ శ్రీరాములుకు గ్లోబల్ పవర్ లీడర్ అవార్డు దక్కింది. వరల్డ్ కన్సల్టింగ్ రీసెర్చ్ కార్పొరేషన్ ఇంటర్నేషనల్, మకామ్ మెక్ డనొనాల్డ్ అకాడమీ సంయుక్తంగా సిడ్నీలో న్యూ సౌత్ వేల్స్ పార్లమెంట్ వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ అవార్డును అందుకున్నారు.

అకాడమీ అభివృద్ధిలో ఆయన చేసిన కృషి, సేవలు, విజన్, డెడికేషన్ కు గాను ఈ గుర్తింపు దక్కింది. ఇదిలా ఉండగా సిడ్నీ నుంచి వచ్చిన ఆయన ఓయూ వైస్ చాన్స్‌లర్‌ను ఆయన బుధవారం కలిశారు. కాగా వర్సిటీ బృందం శ్రీరాములుకు అవార్డు దక్కడంపై హర్షం వ్యక్తంచేసింది.

వారు ఆయనకు అభినందనలు తెలిపారు. వర్సిటీకి దక్కిన గౌరవంగా వైస్ చాన్స్‌లర్ మొలుగారం కుమార్ పేర్కొన్నారు. వర్సిటీకి ఇదొక గొప్ప మైలురాయిగా అభివర్ణించారు. బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగానికి శ్రీరాములు చేసిన అసమాన సేవలకు ఈ అవార్డు దక్కిందని వీసీ కుమార్ పేర్కొన్నారు. ప్రపంచ వేదికపై ఉన్నత విద్యలో ఉస్మానియా యూనివర్సిటీ అత్యుత్తమ కేంద్రంగా ఉందనేందుకు ఈ అవార్డు నిదర్శనమని వివరించారు. కాగా వీసీ కుమార్ కు, రిజిస్ట్రార్ గడ్డం నరేశ్ రెడ్డి, వీసీ ఓఎస్డీ జితేందర్ కుమార్ నాయక్, బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగాధిపతి వై జహంగీర్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్‌పర్సన్ స్మిత సాంబ్రాణికి శ్రీరాములు కృతజ్ఞతలు తెలిపారు.

## బిఆర్ఎస్ లో సముచిత స్థానం కల్పిస్తా.. డా.శ్రీకాంత్ గౌడ్ కె.టి.ఆర్ హామీ.



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 1 : భారత రాష్ట్ర సమితి పార్టీలో త్వరలోనే సముచిత స్థానం కల్పిస్తానని ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ హామీ ఇచ్చినట్లు తెలంగాణ విద్యార్థి ఉద్యమ కారుడు,జాగృతి రాష్ట్ర నేత డా.నలమాస శ్రీకాంత్ గౌడ్ చెప్పారు. 2025 న్యూ ఇయర్ పురస్కరించుకుని కె. టి. ఆర్ ను శ్రీకాంత్ గౌడ్ బుధవారం తెలంగాణ భవన్ లో కలిసి విషెస్ తెలిపానన్నారు. తాను రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను,ప్రభుత్వాన్ని ఎండబెట్టిన తీరును కేటీఆర్ ప్రశంసించి కితాబిచ్చారని తెలిపారు.

## ప్రమాదవశాత్తూ కాలు జారి మృతి

గంగాధర జనవరి 01 (తెలంగాణ పత్రిక) : మహారాష్ట్రకు చెందిన మస్కోరే గోవిందా రావు అతని భార్య గత సంవత్సర కాలం నుండి కరీంనగర్ కు చెందిన జలగం నర్సింగ రావు తండ్రి హన్మంతు రావు గంగాధర మండలం గట్టుబత్కూర్ గ్రామంలోని కోళ్ళఫారం యందు పనిచేస్తూ అక్కడే జీవనం కొనసాగిస్తూ ఉన్నారు. మస్కోరే గోవిందా రావు వృత్తి రీత్యా కూలిపని చేస్తూ మేకలను కాస్తూ జీవనం కొనసాగిస్తూ ఉన్నాడు. బుధవారం రోజున సుబాబ్ చెట్ల కొమ్మలను మేక పిల్లలకి మేత కోసం వెళ్లి ప్రమాదవశాత్తూ కాలు జారి బావిలో పడిపోయి ఈత రాక మరణించాడు. అతని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## జిల్లా వ్యాప్తంగా విస్తృత వాహన తనిఖీలు,డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహణ



తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 01: డిసెంబర్ 31 సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు.పట్టణ కేంద్రంలో పలుచోట్ల వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహణ, స్థానిక పోలీసులతో కలిసి జిల్లా ఎస్పి ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడ్డ పలువురిపై కేసులు నమోదు. ప్రజలంతా పోలీసులకు సహకరిస్తూ ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రజలను కోరారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు




నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 1:– నిర్మల్ జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సరం పురస్కరించుకొని, కేక్ కటింగ్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హైదర్ కేక్ కట్ చేసి కార్యకర్తలకి తినిపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు అబ్దుల్ సాదిక్, జహీర్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## వెల్లివిరిసిన మత సామరస్యం



మల్లాపూర్ జనవరి 1 (తెలంగాణ ప్రతిక): మల్లాపూర్ మండల మొగిలిపేట గ్రామానికి చెందిన విడిసి చైర్మన్ మహబూబ్ ఖాన్ అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. అయ్యప్ప స్వాములకు భిక్ష వడ్డించి, వారితో కలసి భిక్ష చేశారు. గత కొన్నేళ్లుగా స్వాములకు భిక్ష చేస్తున్నట్లు, ప్రతి సంవత్సరం స్వాములకు భిక్ష ఇస్తున్నట్లు మహబూబ్ ఖాన్ తెలిపారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన నిర్మల్ డిసిసి



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 1:– నూతన సంవత్సరం దినాన్ని పురస్కరించుకుని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు కుచాడి శ్రీహరి రావు హైదరాబాదులోని రాష్ట్ర ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. దాంతోపాటు నిర్మల్ జిల్లాలో జరగబోయే అభివృద్ధి పనులు మరికొన్ని అంశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

## బీఆర్ఎస్ హయాంలోనే నేరాలు అధికం: షబ్బీర్ అలీ

నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి జనవరి 01:జైలుకు వెళ్లి వచ్చిన బీఆర్ఎస్ నేతలు రాష్ట్రంలో నేరాలు పెరిగాయని వ్యాఖ్యానించడం హాస్యాస్పదమని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నేరాలు అధికంగా జరిగాయని విమర్శించారు. ఈ మేరకు ఆయన బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. గుట్కా, అక్రమ బియ్యం, లిక్కర్ దందా చేసింది ఎవరో జనాలకు తెలుసన్నారు. గాలి మాటలు తమకు రావని, అభివృద్ధి చేసి చూపిస్తున్నామని పేర్కొన్నారు. నగరాభివృద్ధికి టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.60 కోట్లు మంజూరు చేయించానని తెలిపారు. సంక్రాంతికి రైతు భరోసా అందిస్తామని, పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని చెప్పారు.



# మంత్రి పొంగులేటికి శుభాకాంక్షలు వెల్లువ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 1) హైదరాబాద్ : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి రాష్ట్ర నలుమూలలకు చెందిన రాజకీయ ప్రముఖులు 2025 నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులోని మంత్రి నివాసంలో, క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు చెప్పారు. మంత్రి పొంగులేటిని కలిసిన వారిలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, ఎమ్మెల్యే కోరం కనకయ్య, డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.లి



# నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు:మాజీ మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి,జనవరి01(తెలంగాణ పత్రిక):బుధవారం రోజు పాలకుర్తి మండల కేంద్రంలో నూతన సంవత్సర సందర్భంగా కేక్ కట్ చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణా భివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలోహనుమంతరావు పాలకుర్తి తాజా మాజీ వార్డు మెంబర్, పసునూరి నవీన్ మండల పార్టీ అధ్యక్షులు, మాచర్ల ఎల్లయ్య బీఆర్ఎస్ పార్టీ పాలకుర్తి మండల ప్రధాన కార్యదర్శి,ఎండిమదార్మాజీజెడ్పికోఆప్షన్సభ్యులు, బొబ్బల అశోక్ రెడ్డిఎస్ ఎస్ సి ఎస్ చైర్మన్ పాలకుర్తి, పాము శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీ పాలకుర్తి మండల ఉపాధ్యక్షులు, కారుపోతుల వేణు గౌడ్ ఎఫ్.ఎస్.సి.ఎస్ వైస్ చైర్మన్ పాలకుర్తి, కటారి పాపారావుబీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు,ఇంతల కృష్ణమూర్తి దర్దేపల్లి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బానోత్ మహేందర్ నాయక్, లకవత్ వెంకట్ నాయక్, సురేష్ నాయక్, జోగు గోపి, రవి వర్మ , నాగరాజు, మాజీ సర్పంచ్, కార్యకర్తలు సోషల్ మీడియా నాయకులు, తదితరులు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ప్రజలకు సమర్ధవంతమైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు,సిబ్బంది ముందుకు సాగలి...






### -విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవు.
### -చందుర్తి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.,

సిరిసిల్ల ,జనవరి 01, (తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల పోలీస్ స్టేషన్ బుధవారం రోజున తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల నమోదు,శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకొని,స్టేషన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నా జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి బాధితులకు చట్టపరమైన న్యాయం చేసే విధంగా విధి నిర్వహణ ఉండాలని,ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించాలని,విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని , సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలి అని సూచించారు. బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు,విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద, డయల్100,షీ టీమ్స్, సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. ఎస్పీ వెంట సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ అంజయ్య, సిబ్బంది పాల్గొన్నారు

# రాజన్న సేవలో ప్రభుత్వ విప్ ఆది..

### -ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ విప్ ఆది..

వేములవాడ, జనవరి 01,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శ్రీ పార్వతీ పరమేశ్వరుల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, పాడి పంటలతో రైతులు విరాజిల్లాలని రాజన్నను దర్శించుకుని వేడుకోవడం జరిగిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని విప్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనం గావించగా, ఈ.ఓ వినోద్ రెడ్డి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కోడెను కడితే కోరిన కోరికలు తీర్చే దేవుడిగా ప్రసిద్ధిగాంచిన రాజన్న ఆశీస్సులతో ఆలయ అభివృద్ధితో పాటు పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్




పార్టీ ప్రభుత్వం కొలువు దీరిన వెంటనే రూ.127కోట్లతో పనులకు శ్రీకారం చుట్టామని, పనుల్లో ఎలాంటి అవంతరాలు చోటు చేసుకోకుండా త్వరగా పూర్తయి భక్తులకు మెరుగైన సౌకర్యాలు కలిగేలా చూడాలని స్వామివారితో పాటు అమ్మవారిని ప్రత్యేకంగా వేడుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పి బాధ్యతల స్వీకరణ







తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 1:కామారెడ్డి సబ్ డివిజన్ ఏ ఎస్పీగా చైతన్య రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం డివిజన్లోని సిఐలు, ఎస్ఐలతో ఆమె సమావేశమయ్యారు. పెండింగ్ కేసుల వివరాలు, పోలీస్ అధికారుల పనితీరు, కొత్త ఏడాదిలో చేయాల్సిన పనుల గురించి చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు.

# అనాధ ఆశ్రమంలో అన్నదానం నిర్వహణ

### -ఆశ్రమ వృద్ధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన లక్ష్మణ్

మునగాల - ప్రతినిధి, జనవరి 1, (తెలంగాణ పత్రిక)నూతన సంవత్సరం వేడుకలను మునగాల మండలం ముకుందాపురం వద్ద గల ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో దాసరాజు పెద్ద లక్ష్మయ్య (హెడ్ కానిస్టేబుల్) ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా వస్బఖులక్ష్మణ్ మాట్లాడుతూ తమ కుమారుడు బన్నీ పుట్టిన రోజు, అక్టోబర్ 22, కూతురు పింకీ పుట్టిన రోజు అక్టోబర్1నిర్వహించాలనుకున్నప్పటికి ఆరోజు సమయం లేకపోవడంతో ఈ నూతన సంవత్సరం రోజు జరుపుకొని ఆశ్రమంలోని వృద్ధులతో కేక్ కట్ చెపించడం జరిగింది. ఆశ్రమంలో గల వృద్ధులకు, వికలాంగులకు, మానసిక రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమంలో ఉన్న అందరూ మంచి ఆయురారోగ్యాలతో ఈ సంవ్సరమంతా సంతోషంగా గడపాలని తెలిపారు. మనకున్న దానిలో ఎంతో కొంత సహాయం చేసి నలుగురు సహాయ పడదామని ఆలోచన తోటి ఇట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చెనగని ఉపేందర్ , మాజీ ఎంపీటీసీ తాళ్ళపాక వెంకట రావు, ఓర్సు హరిబాబు, నర్రా వెంకటరెడ్డి, రాంపంగు సైదులు ఆశ్రమ నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# సివిల్ సప్లై హమాలీల నిరవధిక సమ్మె.డిమాండ్







ఏటూరునాగారం జనవరి01 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:పెరిగిన హమాలిరేట్ల జీవోను వెంటనే విడుదల చేసి ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని జనవరి 1 2024వ సంవత్సరం పెంచిన బకాయిలు విడుదల చేసి ఏదైనా ప్రమాదం జరిగినట్లయితే ప్రభుత్వం నుండి వచ్చే బీమా సౌకర్యం కల్పించాలని అలాగే పిఎఫ్ సౌకర్యంతో పాటు ఏటూరు నాగారం ఎం ఎల్ ఎస్ లో పనిచేస్తున్న హమాలీల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏటూరు నాగారం హమాలీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిరువధిక సమ్మెలో పాల్గొన్నవారు వెల్దండి కొమరయ్య,దానం బిక్షపతి, వెల్లండి రమేష్, మాటేటి కుమార్, అక్కనపెల్లి రవి, పానికంటి శ్రీధర్, బొద్దుల రాజు, దాడిచర్ల బాబు, పోస సురేష్, చిటమట శ్రీను ఉన్నారు.

# రాష్ట్ర ప్రజలకు నూతన సంవ్సతర శుభాకాంక్షులు - మాజీ ఎంపి నామ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా డిసెంబర్ 1) రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని, కొత్త సంవత్సరంలో నూతన ఆలోచనలతో రాష్ట్ర ప్రజలు తమ లక్ష్యాలను సాధించుకోవాలని నామ నాగేశ్వరరావు ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో మంచి ఫలితాలు సాధించే విధంగా ప్రతి ఒక్కరూ నూతన ప్రణాళికలు రూపొందించుకుని విజయమార్గంలో పయనించాలని ఆయన పేర్కొన్నారు. 2025 సంవత్సరం తెలంగాణ ప్రజలందరికి శుభాలు, సంతోషాలు నింపే సంవత్సరం కావాలని నామ ఆకాంక్షించారు.

# కోరేగావ్ 206వ విజయవత్సవ కార్యక్రమం

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 1)ఖమ్మం అంబేద్కర్ జడ్పీ సెంటర్లో మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కొట్టే సుధాకర్ అధ్యక్షతన భీమా కోరేగావ్ 206వ విజయవత్సవ కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమానికి మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరియు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం , గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్ , వరద నరసింహ రావు , స్టీరింగ్ కమిటీ సభ్యులు కొరివి దయానంద్ , దామల్ల సత్యనారాయణ లు పాల్గొన్నారు . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ 1818 మహారాష్ట్రలో మహార్ సైన్యం అయిన 500 మంది నాటి పీశ్వా సైన్యంపై యుద్ధం చేసి ఆ సైన్యాన్ని చిత్తుచిత్తుగా ఓడించి చత్రపతి శివాజీకి ఆనవాలుగా పంపిన చరిత్ర మహార్ సైన్యాలకు ఉందని అన్నారు . ఖమ్మం జిల్లాలో భీమా కోరేగావ్ విజయోత్సవ కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర జనవరి ఒకటవ తారీఖున ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామన్నారు . లింగాల రవికుమార్ మాట్లాడుతూ మహార్ సైన్యం అంటే యుద్ధ వీరులని మాలలు అంటేనే ఏ బాధ్యతలో అయిన ప్రాణాలను లెక్కచేయకుండా చిత్తశుద్ధితో ఆత్మగౌరవంతో పనిచేస్తారని ఈ సందర్భంగా పేర్కొన్నారు . అందులో భాగంగానే ఆనాడు పీస్వా సైన్యం చేసిన అక్రమ యుద్ధాలను మహార్లు ఎదుర్కొని సవాలుగా నిలిచారన్నారు . ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు , వర్కింగ్ ప్రెసిడెంట్స్ దాసరి శ్రీనివాస్ , పాలపాటి మిన్ను , కామా ప్రభాకర్ , ప్రచార కార్యదర్శి జమ్మి వీరబాబు , దామల్ల వెంకటేశ్వర్లు , నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య , ఉపాధ్యక్షులు ఎర్ర గంగాధర్ , తలారి రాధాకృష్ణ , కర్నే రాములు , గాదరి బాబు , కరాటే వేణు , ప్రముఖ గాయకుడు పాగి వెంకన్న , నల్లపు రమేష్ , చింతపల్లి వెంకటేశ్వర్లు , దార సంజీవరావు , దామల్ల అశోక్ , మున్నే భాయ్ లతోపాటు జిల్లా నాయకులు అందరూ పాల్గొని మహార్ సైన్యానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది .

# ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

నర్సంపేట జనవరి 1( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన నర్సంపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ ప్రజలందరూ మంచి పాడి పంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని గత సంవత్సరం కంటే మెరుగైన ఫలితాలు సాధించాలని నాయకులు ఉద్దేశించి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్రావు, మున్సిపాలి ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు ఓర్సు తిరుపతి, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్,ములకల వినోద సాంబయ్య, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల రమేష్, పొన్నం నరసింహారెడ్డి, దండెం రతన్ కుమార్, ముల్కల మనీష్,ఐఎన్టియుసి అధ్యక్షులు కంచు రవి, ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ కటారి ఉత్తమ్ కుమార్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# నూతన సంవత్సర క్యాలెండర్ ని ప్రారంభించిన మాజీ కో అప్షన్ సభ్యురాలు వలియాభి...

ఏటూరునాగారం జనవరి01 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:ఏటూరునాగారం మండలం ఆకుల వారి ఘణ పూర్ లోని జీసస్ సేవ్స్ మినిస్ట్రీస్ చర్చి పాస్టర్ ఎలియాజర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2025 నూతన సంవత్సర వేడుకలకు హాజరై అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి మరియు క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన మాజీ జడ్పీటీసీ, జడ్పీ కో-ఆప్షన్ వలీయబీ సలీమ్ వారు మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని అలాగే మంచి చెడులను కష్టసుఖాలను సమానంగా స్వీకరించే స్థితి ప్రజ్ఞాతను అలవర్చుకొని ఆశవాహ దృక్పదంతో ముందుకెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాస్టర్ దంపతులు మరియు సాల్మన్ రాజ్ బ్యూలా ఫిలిప్స్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# స్వామియే..య్ శరణమయ్యప్ప!

### -చిన్ననాగారంలో ఘనంగా అయ్యప్ప శోభాయాత్ర.



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి1 : ఆంగ్ల నూతన సంవత్సర ఆ రంభ రోజు ఏటా నిర్వహించే అయ్యప్ప శోభాయాత్ర యధావిధిగా బుధవారం మండలంలోని చిన్ననాగారంలో స్వామియే..య్ శరణమయ్యప్ప నామస్మరణ మారు మ్రోగగా ఘనంగా నిర్వహించారు. అలంకారప్రాయుడైన అయ్యప్ప దరహాసపు సుందరవదనంతో భక్తులకు అభయాశీర్వాదాలిస్తూ యాత్ర కొనసాగించారు. స్వామి దీక్ష దారులు రథం ముందు భక్తి గీతాలు ఆలపిస్తూ రాగా వారి పాదాలకు భక్తులు జలాభిషేకం చేస్తూ నమస్కరించారు. పూజా ద్రవ్యాలు స్వామి వారికి సమర్పించుకుని అనుగ్రహం పొందారు. కార్యక్రమంలో గురు స్వాములు బొమ్మెర సంపత్ గౌడ్,నాయిని వెంకన్న, గుండ్ల సుధాకర్,నాయిని కుమార్,నరేష్,పోలోజు శివ,బ త్తి పట్ల కుమార్,గోపు కవిత,స్వాములు ఉడుంబ ఎలేందర్,బానోతు నరేష్,కొండపర్తి సంతోష్, బైరు సంతోష్,కొత్తపల్లి మహేష్,బత్తి పట్ల అశోక్, శ్రీకాంత్,మణి,చిర్రబోయిన దేవరాజు,పోలోజు నరేష్, గుర్రం రాకేష్,రాజేష్,వైదుగుల అయ్యప్ప, జర్పుల దేవేందర్,భూక్య వెంకన్న పాల్గొన్నారు.

# క్యాలండర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే..



జగిత్యాల జిల్లా జనవరి 1(తెలంగాణప్రతికజిల్లాప్రతినిధి):రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 2025 నూతన సంవత్సర క్యాలండర్ ను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,నాయకులు అచ్యుత రావు,రామ్మోహన్ రావు,రాజేశం,భాస్కర్ రావు,గిరి, శేఖర్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంగ్ల నూతన సంవత్సరం ముగ్గులు వేసిన చిన్నారులు




తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 1:కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వినాయక నగర్ కాలనీలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తమ ఇండ్ల ముందు పిల్లలు నూతన సంవత్సర సంబంధించిన ముగ్గులు వేశారు. కామారెడ్డికి చెందిన ఆకుల సిద్విన, సామల విద్య,ఆద్య ఆధ్వర్యంలో ఆంగ్ల నూతన సంవత్సర సంబరాలు చేసుకుంటూ వారి వారి ఇళ్ల ముందు ముగ్గలను వేసుకున్నారు.

# కొత్త సంవత్సరంలో ప్రజలు క్షేమంగా ఉండాలి

### -బిషప్ డాక్టర్ జె సుదర్శనం



మునగాల - ప్రతినిధి, జనవరి 1, (తెలంగాణ పత్రిక)నూతన సంవత్సరంలో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని మండల కేంద్రంలో అతిపెద్ద క్రైస్తవ సంస్థగా పేరుపొందిన పెనుయేలు వర్షిప్ సెంటర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు బిషప్ డాక్టర్ జె. సుదర్శనం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలు ఆయన పాల్గొని మాట్లాడారు. 50 సంవత్సరాల దేవుని పరిచర్య చేసినందుకుగాను పాస్టర్లు, క్రైస్తవ నాయకులు కలిసి ఆయనకు గోల్డెన్ జూబ్లీ ఘన సన్మానం నిర్వహించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే పెనుయేలు కుటుంబ నూతన సంవత్సర వేడుకలకు హాజరైన క్రైస్తవులకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో క్రైస్తవులు అందరూ సంతోషంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆత్మీయంగా కూడా ఎదగాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. క్రైస్తవుల కొరకు ఆధ్యాత్మిక గీతాలు పెనుయేలు గీతాంజలి అనే పాటల పుస్తకం, నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం నూతన సంవత్సర వేడుకకు హాజరైన దాదాపు 2500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనుయేలు సంస్థ అధ్యక్షుడు జె.జె.సామ్యూల్ సన్, సంస్థ నాయకులైన జి. ప్రభాకర్, ఎం.రాజేష్, జె. సామ్యూల్, ఇ. ఉదయ్, ఎం. లూకా, కె. సుధాకర్, నతానియెల్, కరుణాకర్, గెర్షోన్ రాజ్, సన్నీ, మనోహర్, వినోద్, భాగ్యమ్మ, మాణిక్యమ్మ, కరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై ఫిర్యాదు



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(జనవరి 1)జహీరాబాద్ మండలం అల్గోల్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి అను వ్యక్తి వారం రోజుల కిందట కాంగ్రెస్ పార్టీ పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పై జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ గారి పై జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పై అనుచిత వ్యాఖ్యలు చేసినాడు.ఇట్టి విషయము మాకు సోషల్ మీడియా వాట్సాప్ లో అది వైరల్ అవుతూ ఈరోజు మేము చూడడం జరిగింది.నిరాధారమైన వ్యాఖ్యలు చేయడం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని పొట్టి వాడు అని మరియు ప్రతినెల 1000 కోట్ల రూపాయలు జాతీయ కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రం నుంచి పంపుతున్నాడని,నిరాధారమైనటువంటి వ్యాఖ్యలు చేసి అదేవిధంగా కాంగ్రెస్ పార్టీని రేవంత్ కాంగ్రెస్ అని,సోనియా కాంగ్రెస్ అని,వ్యాఖ్యలు చేసి జహీరాబాద్ కాంగ్రెస్ నాయకులు వేస్ట్ గాండ్లు అని అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు, మరియు హైడ్రా పేరుతో అందరినీ భయభ్రాంతులకు గురి చేసి డబ్బులు లాగుతున్నాడు అని ఇచ్చిన వాళ్లకు వదిలేసి ఇవ్వని వాళ్ళకు ఇండ్లు కులగోడుతున్నాడని ముఖ్యమంత్రి పై వ్యాఖ్యలు చేయడం బాధ కలిగింది మా మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడినందుకు బాధపడుతూ ఇట్టి దరఖాస్తు ఇవ్వడం జరిగింది . పది సంవత్సరాల నుంచి టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి వేయని రోడ్లకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన తర్వాత ఆల్గోల్ రోడ్డుకు 30 కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు సాంక్షన్ చేయించిన కాంగ్రెస్ పార్టీ ప్యాచ్ వర్క్ చేస్తు ఆ సందర్భంగా ఫోటోలు దిగుతుంటే కాంగ్రెస్ పార్టీ వాళు వేస్ట్ గాడు ఫోటోలు దిగిపోతున్నారని శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మా మనోభావాలు దెబ్బ తినే విధంగా మాట్లాడినందుకు రాష్ట్ర ప్రభుత్వం ని అప్రతిష్ట పాలు చేసే విధంగా మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని అప్రతిష్ట పాలు చేసేందుకు ఇమేజ్ డామేజ్ చేసే విధంగా మాట్లాడినందుకు. ఇంకా ఎవ్వరు కూడా ఆధారం లేకుండా నిరాధారంగా మాట్లాడకుండా ఉండేందుకుశ్రీనివాసరెడ్డి పై విచారణ జరిపి కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, మాజీ వైస్.యం.పి.పి.రాములు,మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు జమిలాలోద్దిన్,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ అక్బర్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్,మాజీ యం.పి.పి గుండారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.జగదీశ్వర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సునీల్,బి.మల్లీకార్జున్,సుభాష్ రెడ్డి, మాజీ యం.పి.టి.సి నాగిశెట్టి,మాజీ సర్పంచ్ లు జగన్మోహన్,రాజు,ఇమామ్ పటేల్,బర్కత్,దిలీప్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలి



పాలకుర్తి జనవరి01 (తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన స్వయంభు శ్రీ చండికా సమేత సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలంతా కూడా నూతన సంవత్సర సందర్భంగా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో భోగ భాగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అధికారులకు అనాధికారులకు నియోజకవర్గ ప్రజలకు 2025 సంవత్సరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎలక్ట్రానిక్ మీడియా పాలకుర్తి నియోజకవర్గం రిపోర్టర్లు.

# ఉత్తర వాడ ఆదర్శ రైతు సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక




జగిత్యాల జిల్లా జనవరి 1 (తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ మండలంలోని మహితాపూర్ గ్రామానికి చెందిన ఉత్తరవాడ ఆదర్శ రైతు సంక్షేమ సంఘం(రి) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బేతి సత్యనారాయణ రెడ్డి,ఉపాధ్యక్షులుగా కొల్ల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పాలడుగు లింగారెడ్డి,కోశాధికారిగా నాగిరెడ్డి రఘుపతి రెడ్డి,సహాయక కార్యదర్శిగా కొయ్యడి మైపాల్,కార్యవర్గ సభ్యులుగా కొల్ల నారాయణ,నేమిల్ల లింగారెడ్డి,నెమిల్ల గంగారెడ్డి,కొయ్యడి జల్పతిరెడ్డి,బేతి తిరుపతి రెడ్డి,నెమిల్ల స్వామిరెడ్డి,పడిగెల పెద్దరెడ్డి,బేతి లింగారెడ్డి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ... సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని,రెండవసారి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాలకు మానవ తప్పిదాలే కారణం

### -వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్




తెలంగాణ పత్రిక ఖమ్మం వైరా (జనవరి1) రోడ్డు ప్రమాదాలకు మానవ తప్పిదాలే కారణమని వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ అన్నారు.బుధవారం ఆయన వైరా యంవిఐ కార్యాలయాల్లో రోడ్డు భద్రత మహోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణాలు చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, ద్విచక్ర వాహనాల పై ప్రయాణం చేసేటప్పుడు వెనక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ పెట్టుకోవాలనిసూచించారు. కారులో వెళ్లేటప్పుడు తప్పకుండా సీట్ బెల్టు ను వాడాలన్నారు. మద్యం సేవించినప్పుడు వాహనాల ను నడపవద్దు అన్నారు. ప్రమాదాలు జరిగి ఎవరైనా ప్రాణాపాయం స్థితిలో ఉంటే వారికి వెంటనే ప్రథమ చికిత్స తో పాటు 108,101,104 లకు సమాచారం అందించి వారి ప్రాణాలను కాపాడలని కోరారు.ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాల సిబ్బంది, వాహన డ్రైవర్లు లారీ ఓనర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(జనవరి 1)జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝురాసంగంమండలం కుప్ప నగర్ గ్రామంలోని మెథడిస్ట్ చర్చిలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ భారీ సంఖ్యలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు బ్రదర్ వై సామెల్ గారు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి అందరు ఒకరికొకరు శుభాభివందనలు తెలుపుకున్నారు

# ఉత్తర వాడ ఆదర్శ రైతు సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

జగిత్యాల జిల్లా జనవరి 1(తెలంగాణప్రతికజిల్లాప్రతినిధి):రాయికల్ మండలంలోని మహితాపూర్ గ్రామానికి చెందిన ఉత్తరవాడ ఆదర్శ రైతు సంక్షేమ సంఘం(రి) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బేతి సత్యనారాయణ రెడ్డి,ఉపాధ్యక్షులుగా కొల్ల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పాలడుగు లింగారెడ్డి,కోశాధికారిగా నాగిరెడ్డి రఘుపతి రెడ్డి,సహాయక కార్యదర్శిగా కొయ్యడి మైపాల్,కార్యవర్గ సభ్యులుగా కొల్ల నారాయణ,నేమిల్ల లింగారెడ్డి,నెమిల్ల గంగారెడ్డి,కొయ్యడి జల్పతిరెడ్డి,బేతి తిరుపతి రెడ్డి,నెమిల్ల స్వామిరెడ్డి,పడిగెల పెద్దరెడ్డి,బేతి లింగారెడ్డి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ... సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని,రెండవసారి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆపన్న హస్తం అందించిన వేములవాడ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### -కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కై ఆరు లక్షల ఎల్ వో సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్..



వేములవాడ, జనవరి 01,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం బాగవంతరావు నగర్ చెందిన పండుగ సంతోష్ గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. బుధవారం రోజున సంబంధిత సమస్యపై వైద్యులను సంప్రదించగా కిడ్నీ మార్పిడి చేయవలసిందిగా వైద్యులు తెలుపగా అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు 6 లక్షల రూపాయలను మంజూరు చేపించి ప్రభుత్వ విప్ స్వయానా వారి ఇంటికి వెల్లి బాధితులకు అందజేసి వారికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.

# ఘనంగా మాజీ ఎంపి కవిత జన్మదిన వేడుకలు

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి /నెల్లికుదురు జనవరి 1: మాజీ ఎంపి బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత జన్మదిన వేడుకలు ఇనుగుర్తి, నెల్లికుదురు మండల కేంద్రాలలో బుధవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఇనుగుర్తి పెద్ద బస్టాండ్ వద్ద పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న గౌడ్,బొబ్బిలి మహేందర్ రెడ్డి, ఊకంటి యాకూబ్ రెడ్డి,నాయకులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. నెల్లికుదురులో ఆ పార్టీ మండల అధ్యక్షులు పరిపాటి వెంకటరెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ భో రాజ్యం,కవిత స్నేహితురాలు హరిత కుమారుడు నిహాల్,ఆకుల జగ్గయ్య తదితరులతో కలిసి కేక్ కట్ చేసి, అన్నదానం నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో నాయకులు దార్ల రామ్మూర్తి,హరి చంద్,పింగిలి శ్రీనివాస్,బేతమల్ల చంద్రయ్య, గండు



నాగయ్య గౌడ్,భీముడు నాయక్,నవీన్ రావు,బిక్కు,బాలాజీ,ప్రవీణ్ రావు,మంద అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సమాజం లో ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలి - మాజీ ఎంపీ నామ

**-నామ సేవా సమితి క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎంపీ నామ**

హైదరాబాద్, జనవరి1 (తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 1) నామ సేవా సమితి ఆధ్వర్యంలో ముద్రించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను బీఆర్ఎస్ మాజీ లోక్‌సభపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం నాడు హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ నందు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం లో ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని కోరారు. నామ సేవా సమితి ఆధ్వర్యం లో జరిగే సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు సామాజిక సేవలో ముందు ఉండి, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలని సభ్యులకు సూచించారు. సమితి సభ్యుల నిబద్ధతతో సమాజానికి మరింత సేవ అందించగలమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ప్రజా సేవకు



అంకితభావంతో పని చేస్తూ, నూతన సంవత్సరంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఈ కార్యక్రమం ద్వారా ప్రతిపాదించారు.కార్యక్రమంలో నామ సేవా సమితి అధ్యక్షుడు పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణప్రసాద్, పగడాల రవి, దేవభక్తుని నవీన్, మంకెన అజయ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత హెచ్ఎం రాములపై మతోన్మాదులు దాడి ఖండించిన పేరం మల్లయ్య తలారి రాధాకృష్ణ

తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 1) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కగూడ గ్రామ ఉన్నతపాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాములు (దళితుడు ) పై మతోన్మాద మూకలు భక్తి ముసుగు వేసుకొని ఉద్యేశపురకంగా దాడి చేయడాని మాల మహానాడు నియోజక కో కన్వీనర్ పేరం మల్లయ్య తలారి రాధాకృష్ణ ఖండించారు ఈనెల 21న తొక్క కూడా ఉన్నత పాఠశాలలో విద్యార్థులను లెక్కలు అడిగిన సందర్భంగా సరిగా చెప్పనందుకు ఓ విద్యార్థిని ఆ హెచ్ఎం పక్కకు నిలపెట్టారని తెలిపారు దాన్ని అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థిని కాలితో తన్నాడని దుష్ప్రచారం చేసి సోషల్ మీడియాలో వైరల్ చేసి కొంతమంది మతోన్మాదం సమీకరించి ప్రణాళిక బద్ధంగా హెచ్ఎం రాములపై దాడి చేశారని పేర్కొన్నారు అక్కడ ఉన్న అయ్యప్ప మాల ధరించిన విద్యార్థి ఇతర స్వాములకు కాళ్లు మొక్కించడం అత్యంత హేయమని వివరించారు దాడికి గురైన హెచ్ఎం రాములు దళితుడు అని తెలిపారు ఈ సంఘటన ఉపాధ్యాయుల మానసిక స్థైర్యాని దెబ్బతీస్తుందని పేర్కొన్నారు పాఠశాలలో మతోన్మాదుల జోక్యం సారికదాని తెలిపారు ఈ దాడి విషయాన్ని ప్రభుత్వం పోలీసులు తీవ్రంగా పరిగణించాలని




నిందితులపై కేసు నమోదు చేసి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాగా యోనా కాశిమల్ల వెంకటేశ్వర్లు(మున్నా భాయ్ ) కొప్పుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# సామాన్య రైతుల ప్లాట్లలో నుండి 100 ఫీట్ల రోడ్లు వేయడం దౌర్జన్యం

**- ప్రభుత్వ అవసరాలకు ప్రభుత్వ భూమిని తీసుకోరు**

**- సామాన్య రైతులవి భూములు తీసుకోవడం మాత్రం ప్రభుత్వానికి చెల్లుతుందా**

**- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 1: సామాన్య రైతుల భూములను రోడ్ల పేరుతో ప్రభుత్వం బడా బాబులు లాక్కోవడం దౌర్జన్యమే అవుతుందనితెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోతి రామ్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రికి రాత్రే రైతులకు తెలియకుండా వారి భూములలో రోడ్లు వేయడం పెద్ద తప్పు అన్నారు. బుధవారం రైతు సంఘాల నాయకులు పేదల రైతు పొలాల నుండి దౌర్జన్యంగా వేసిన భూమి ప్రాంతాన్ని సందర్శించామన్నారు. బడా బాబుల వెంచర్ కోసం వాళ్ళ లాభర్జన కోసం రైతులకు సమాచారం లేకుండా వంద ఫీట్ల రోడ్లు వేయడం ప్రభుత్వ అధికారులు బడా బాబులకు కొమ్ము కాయడమే తప్ప మరొకటి ఉండదని అన్నారు. సుమారు 50 మంది సామాన్య రైతులు ఈ రోడ్డు వల్ల నష్టపోతున్నారని అన్నారు. వాళ్లకు నష్ట పరిహారం ఇవ్వకుండా బెదిరింపులతో రోడ్లు వేస్తే తెలంగాణ రైతు సంఘం చూస్తూ ఊరుకోదని వాళ్లకు అండంగా నిలుస్తామని అన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ అవసరం కోసం దోమకొండ మండలం బిబిపేట మండలం మధ్యలో గల పాల్వంచ నుండి జనగామ కు వెళ్లే రోడ్డును వెడల్పు చేసే క్రమంలో గత నాలుగు ఐదు సంవత్సరాలుగా అటవీశాఖ అధికారులు ఒప్పుకోవడం లేదని నేపథ్యంతో 600 మీటర్ల వరకు రోడ్డు వెడల్పు పనులు ఆగిపోయాయని తద్వారా అక్కడ ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతున్న ప్రభుత్వ అధికారులు కానీ బడా బాబులు గాని పట్టించుకోవడం లేదన్నారు. అలాంటిది ఈ ప్రాంతంలో వెంచర్ వేస్తున్న బడా బాబుల కోసం వారికి ప్రభుత్వ అధికారులు సహకరిస్తూ పేదల భూముల నుండి రోడ్లు వేయడానికి అక్రమంగా వారి భూములను కబ్జా చేస్తున్నారన్నారు.రైతులతో




చర్చించకుండా మొండిగా వ్యవహరిస్తే రైతు సంఘాలు రైతులను ఏకం చేసి కలెక్టర్ కార్యాలయం ను ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ రోడ్డు విషయంలో ఇంతకుముందే అనేక పోరాటాలు జరిగినయని వీటిపై ఎమ్మెల్యే కూడా గెలిచారని అటువంటిది ఆ ఎమ్మెల్యే మర్చిపోకూడదని అన్నారు. ఎప్పటికీ రైతు సంఘాలు రైతు వెంట ఉంటుందని ప్రభుత్వాధికారులు కాంట్రాక్టర్లు గుర్తించాలని అన్నారు. అక్కడ గజాన 12,000 నుండి 14,000 వరకు నడుస్తుంది కానీ రైతులకు రెండు నుంచి మూడు వేలు ఇస్తామని అనడం మంచిది కాదని అన్నారు. బడా బాబులు వాడే వారి వెంచర్లలో కోట్ల రూపాయల లాభాన్ని ఆశించి వెంచర్లు వేస్తున్నారని అలాంటిది రైతులకు నష్టపరిహారం ఇస్తే వారికి వచ్చే నష్టమేమిటన్నారు. వెంటనే ప్రభుత్వం కాంట్రాక్టర్ల, ప్రజాప్రతినిధుల, రైతుల సమస్యలను గుర్తించి వాళ్ళ బాధలను గుర్తించి వాళ్లతో చర్చించి ఆల భూముల రోడ్డు తీస్తే మంచిది కాదు మేము చెప్పింది వేదం అనుకుంటే మాత్రం తెలంగాణ రైతు సంఘం ఇతర సంఘాలను కూడగట్టుకుని పోరాటాలు మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జిల్లా నాయకులు ప్రకాష్ నాయక్, రాజేందర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొదురుపాక రింగ్ రోడ్డు వద్ద టాటా ఏసి బోల్తా.. తీవ్ర గాయాలు

**-ఇద్దరి పరిస్థితి విషమం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలింపు**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక జనవరి 1)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక రింగ్ రోడ్డు వద్ద టాటా ఏసీ అదుపుతప్పి బోల్తా పడడంతో అందులో ఉన్న వలస కూలీలకు తీవ్రగాయాలు కావడం జరిగింది వలస కూలీలు బీహార్ నుండి బతుకుదెరువు కోసం వరి నాట్లు వేయడానికి వచ్చి అలుగునూర్ లో నివాసముంటున్నారు వరి నాట్ల పని ముగించుకొని బుధవారం రోజు ఉదయం ఆలుగునూరు నుండి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వెళ్తున్న సమయంలో కొదురుపాక చౌరస్తా వద్ద స్పీడుగా ఉండటం తో టాటా ఏసీ అదుపుతప్పి బోల్తాపడడం జరిగింది అందులో 18 మంది మహిళలు 9 మంది పురుషులు ప్రయాణిస్తున్నారు అందులో కొంతమంది తీవ్రంగా గాయపడ్డారని క్షతగాత్రులను ఏరియా ఆసుపత్రికి తరలించారు ఇందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు స్థానికులు అంటున్నారు. కుదురుపాకలో ఇలాంటి ప్రమాదాలు చాలా జరుగుతున్నాయి కాబట్టి దీనిపై అధికారులు చర్య తీసుకుని ప్రమాదాలు జరగకుండా స్పీడ్ బ్రేకర్లు గాని ఎచ్చరిక గుర్తులు గాని పెట్టి ప్రమాదాలను నివారించేలా చూడాలని ప్రజలు మాట్లాడుకుంటున్నారు.



# రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్, శెట్కార్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియా చంద్రశేఖర్ రెడ్డి**

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 1: బుధవారం హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఎంపీ సురేష్ శెట్కార్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియా మాట్లాడుతూ,కొత్త సంవత్సరం అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటు.కామారెడ్డి నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, పట్టణ కౌన్సిలర్లు, పాత శివ కృష్ణమూర్తి, చాట్ల



వంశీకృష్ణ, పాల్గొన్నారు.

# ఫార్ములా-ఈ కేసులో పస లేదు...

**- అవినీతే లేనప్పుడు కేసు ఎక్కడిదన్న కేటీఆర్**

**- ఏదో ఒక రకంగా తనను జైలుకు పంపాలని చూస్తున్నారని మండిపాటు**

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపిస్తామని ధీమా**

ఫార్ములా ఈ-కార్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఈడీ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. దీనిపై కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అవినీతే లేనప్పుడు కేసు ఎక్కడిదని ఆయన ప్రశ్నించారు. హైకోర్టు ఎలాంటి తీర్పును ఇస్తుందో చూద్దామని అన్నారు.ఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ తప్పని కేటీఆర్ చెప్పారు. ఫార్ములా ఈ-కార్ కేసులో పస లేదని... అదొక లొట్టపీసు కేసు అని అన్నారు. హైకోర్టు న్యాయమూర్తి అడిగిన ప్రశ్నలకు ఏజీ దగ్గర సమాధానాలే లేవని ఎద్దేవా చేశారు. ఏదో ఒక రకంగా తనను జైలుకు పంపాలని ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. ఇది తనపై చేసిన ఆరో ప్రయత్నమని చెప్పారు. ఫార్ములా రేసు కావాలనేది తన నిర్ణయమని... రేసు వద్దనేది రేవంత్ నిర్ణయమని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవమైన ఏప్రిల్ 27న భారీ బహిరంగసభను నిర్వహిస్తామని తెలిపారు. రానున్న స్థానిక



సంస్థల ఎన్నికల్లో సత్తా చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఏడాది తొలి ఆరు నెలల్లో పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. ఆ తర్వాత గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఉద్యోగస్తులు, పాన్ కార్డ్ ఉన్నవారికి రైతు భరోసా ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. రీజనల్ రింగ్ రోడ్డులో రూ. 12 వేల కోట్ల కుంభకోణం జరగబోతోందని చెప్పారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ పై సుప్రీంకోర్టుకు వెళ్లబోతున్నామని తెలిపారు. ఈ ఏడాది ఉపఎన్నికలు రావచ్చని జోస్యం చెప్పారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతూ సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్

**- విశ్వవేదికపై తెలంగాణ స్థానం... ప్రస్థానం ఉండాలని ఆకాంక్షించిన సీఎం**

**- కొత్త ఏడాది అందరి జీవితాల్లో శుభసంతోషాలు నింపాలని రాసుకొచ్చిన సీఎం**

**- నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఉపముఖ్యమంత్రి, మంత్రులు**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన ట్వీట్ చేశారు. 2025 కొత్త ఏడాది నేపథ్యంలో రాజకీయ ప్రముఖులు శుభాకాంక్షలు చెబుతున్నారు. నవ వసంతంలో విశ్వ వేదికపై విజయ గీతికగా తెలంగాణ స్థానం... ప్రస్థానం ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితంలో ఈ నూతన సంవత్సరం శుభ సంతోషాలను నింపాలని, మనసారా కోరుకుంటూ అందరికీ 2025 కొత్త సంవత్సర శుభాకాంక్షలు అంటూ రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.ఉపముఖ్యమంత్రి మల్లు



భట్టివిక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు కూడా కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉండగా, సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 21 నుంచి దావోస్‌లో పర్యటించనున్నారు. అంతకంటే ముందు జనవరి 13 నుంచి 15 వరకు ఆస్ట్రేలియాలో, జనవరి 19 నుంచి 21 వరకు సింగపూర్‌లో పర్యటించనున్నారు.

# జనవరి 1 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త రూల్స్ ఇవే...

విధానాల మెరుగుదల, సేవల విస్తరణ, సులభతరం చేయడంలో భాగంగా పలు ప్రభుత్వ విభాగాలు చేపట్టిన ఆర్థిక సంబంధమైన కొన్ని మార్పులు ఇవాళ్టి (జనవరి 1, 2025) నుంచి అమల్లోకి వచ్చాయి. సామాన్యుల నుంచి పన్ను చెల్లింపుదార్ల వరకు ప్రభావితం కానున్న ఆ రూల్స్‌పై అవగాహన పొందడం ప్రయోజనకరం. మరి, ఆ వివరాలు మీరూ తెలుసుకోండి.

**ఈపీఎఫ్‌వో కొత్త రూల్...**

కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థలో (సీపీపీఎస్) భాగంగా పెన్షన్ ఉపసంహరణను ఈపీఎఫ్‌వో క్రమబద్ధీకరించిది. దీంతో, పెన్షన్ ఉపసంహరణ మరింత సులభంగా మారింది. పెన్షనర్లు ఇకపై దేశంలోని ఏ బ్యాంకు నుంచైనా పెన్షన్‌ను ఉపసంహరించుకోవచ్చు. అదనపు ధ్రువీకరణ ఇబ్బందులు కూడా తొలగిపోనున్నాయి. మరోవైపు, ఈపీఎఫ్‌వో త్వరలోనే ఏటీఎం కార్డులను జారీ చేయనుంది. ఈ విధానం అందుబాటులోకి వస్తే ఈపీఎఫ్‌వో చందాదారులు 24 గంటలపాటు డబ్బును విత్‌డ్రా చేసుకునే అవకాశం దక్కుతుంది. అంతేకాదు, ఈపీఎఫ్ కంట్రిబ్యూషన్ పరిమితిని కూడా ప్రభుత్వం ఈ ఏడాది తొలగించే అవకాశాలు ఉన్నాయి.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వినయ్ కుమార్ రెడ్డి..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి 01హైద్రాబాద్ పట్టణం జూబ్లిహిల్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి .

## ఇంటలిజెన్స్ గంగాధర్‌కు

# ఉత్తమ సేవా పతకం



**తెలంగాణ దినపత్రిక జనవరి 1,జగిత్యాల జిల్లా ప్రతినిధి:** పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా పతకాలకు వివిధ శాఖలలోపని చేస్తున్న రాష్ట్ర పోలీసులకు (లా అం డ్ఆర్డర్, ఇంటలిజెన్స్,ఎస్బి,ఎస్ ఐ బి, ఐటీ సెల్, సీఐడి)అధికారులు, సిబ్బందిని హెూం శాఖ ఎం పికచేసింది. కాగా ఇంటలిజెన్స్ కరీంనగర్ జోన్‌లో ని జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గం తోపా టు జిల్లాకేంద్రం బాధ్యతలు నిర్వహిస్తున్న ఇంట లిజెన్స్ ఫీల్డ్ ఆఫీసర్ వావిలాల. గంగాధర్(హెచ్.సి1652)ను ప్రభు త్వం అందజేసే ఉత్తమ సేవా పతకం తోపాటు రూ. 30,000/- నగదు రివర్డ్‌కు ఎంపికయ్యారు. విధినిర్వహణలో హెడ్‌కానిస్టేబుల్ వి.గంగా ధర్ ఇంటెలిజెన్స్ పోలీస్ వృత్తి రీత్యా ఎక్కువగా ప్రజాసంబంధాల్లో ఉండడం వృత్తిలో నిబద్దత,ఉ త్తమ ప్రతిభ కనబర్చడం వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంఆయనను ఈ పతకానికిఎంపిక చేసిన ట్లుతెలిసింది. హెడ్ కానిస్టేబుల్ వి.గంగాధర్ గతం లో అనేక సేవా పతకాలు అందుకోగా విధినిర్వహ ణలో నైపుణ్యం అంకితభావంతో ఆయన చేసిన పనికిఉన్నతా ధికారుల మన్ననలను కూడా పొం దారు. అయితే గంగాధర్ ఉత్తమ సేవా పతకానికి ఎంపికకావడం పట్ల ఇంటెలిజెన్స్ కరీంనగర్ జోనల్ ఇన్స్పెక్టర్ బి.రాజేందర్, ఎస్సైవెంకటయ్యలు అభినందించగా ఫీల్డ్ ఆఫీసర్లు ఎం.శ్రీనివాస్ ,రషీద్, నయీమ్,రాము,సాగర్, రైటర్ రియాజ్ లు శుభాకాంక్షలు తెలియజేసారు.

# ట్రెండింగ్ లో పవర్ స్టార్..!





నేను ట్రెండ్ ఫాలో అవ్వను సెట్ చేస్తా ఇది పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ డైలాగ్.. తను చేసే సినిమాలతో యూత్ ఆడియన్స్ ను పిచ్చెక్కించేస్తాడు మన పవర్ స్టార్. అందుకే ఆయన ఫ్యాన్స్ లో యూత్ ఎక్కువ ఉంటారు. ఐతే అనూహ్యంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హ్యాష్ ట్యాగ్ ఎక్స్ లో వైరల్ అయ్యింది. పవన్ కళ్యాణ్ ఇప్పుడు హీరో మాత్రమే కాదు పొలిటీషియన్ కూడా.. ఏపీ డిప్యూటీ సీఎం గా పవన్ తన బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. ఐతే పవన్ హ్యాష్ ట్యాగ్ ట్రెండ్ అవ్వడానికి ఒక కారణం అయితే బాలీవుడ్ యాక్టర్ పంకజ్ త్రిపాఠి పవన్ మీద ఆసక్తికరమైన కామెంట్స్ చేయడమే అని తెలుస్తుంది. మీర్జాపూర్ తో పాపులారిటీ సంపాదించిన పంకజ్ త్రిపాఠి పవన్ పై తనకున్న అభిమానాన్ని బయట పెట్టారు. రీసెంట్ గా ఒక ఇంటర్వ్యూలో ఆయన పవన్ గొప్ప నటుడని అన్నారు. ఆయన పుస్తకాలు బాగా చదువుతాడు అందుకే ఆయనకు ఎంతో దూర దృష్టి ఉ ంటుందని అన్నారు. పవన్ గురించి ఇలాంటి విషయాలు తనకు కొందరు దర్శకులు కూడా చెప్పారని పవన్ కళ్యాణ్ కు అన్ని భాషల్లో అభిమానులు ఉన్నారని అన్నారు పంకజ్ త్రిపాఠి. పవన్ హ్యాష్ ట్యాగ్ తో పాటుగా పంకజ్ త్రిపాఠి చేసిన ఈ కామెంట్స్ కూడా పవర్ స్టార్ ఫ్యాన్స్ ని ఖుషి చేస్తున్నాయి. టాలీవుడ్ లో భారీ అభిమాన గళం ఉన్న పవన్ కళ్యాణ్ సినిమా వస్తుంది అంటే ఫ్యాన్స్ లో ఉండే ఆ ఉత్సాహం తెలిసిందే. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఓజీ, హరి హర వీరమల్లు సినిమాల్లో నటిస్తున్నారు. ఓజీ సినిమాలో స్పెషల్ ఎట్రాక్షన్ గా కోలీవుడ్ స్టార్ శింబుతో ఒక సాంగ్ పాడించారని తెలుస్తుంది. సుజీత్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఓజీ సినిమాతో పవర్ స్టార్ పాన్ ఇండియా లెవెల్ లో తన సత్తా చాటనున్నారు. పవన్ హరి హర వీరమల్లు సినిమా మార్చి 28న రిలీజ్ లాక్ చేశారు. పవన్ రాజకీయాల్లో బిజీగా ఉండటం వల్ల సినిమాల మీద అంత ఎక్కువ ఫోకస్ చే యలేకపోతున్నారు. ఆయన ఇచ్చిన డేట్స్ లోనే చకచకా సినిమాలు పూర్తి చేసేలా ప్లాన్ చేసుకుంటున్నారు మేకర్స్. వీరమ ల్లు, ఓజీ తర్వాత హరీష్ శంకర్ డైరెక్షన్ లో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా కూడా లైన్ లో ఉన్న విషయం తెలిసిందే..

# నిర్మాతగా 'సార్' బ్యూటీ..?



మలయాళ ముద్దుగుమ్మ సంయుక్త మీనన్ తెలుగులో భీమ్లా నాయక్ సినిమాలో నటించి మెప్పించింది. ఆ సినిమాలో హీరోయిన్‌గా కాకున్నా తన నటనతో మెప్పించింది. ఆ తర్వాత వరుసగా బింబిసార, సార్, విరూపాక్ష సినిమాలతో సక్సెస్ ను దక్కించుకుంది. లక్కీ బ్యూటీ అంటూ పేరు సొంతం చేసుకున్న సంయుక్తం మీనన్ ఈ మధ్య కాలంలో సినిమాల సంఖ్య తగ్గించింది. వరుసగా సినిమాలు చేయకుండా ఆచితూచి సినిమాలకు కమిట్ అవుతున్న ముద్దుగుమ్మ సంయుక్త మీనన్ ప్రస్తుతం నాలుగు అయిదు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది.

ఈ ఏడాది ఇప్పటివరకు ఒక్క సినిమాతో రాని సంయుక్త మీనన్ వచ్చే ఏడాదిలో మూడు నాలుగు సినిమాలతో రాబోతున్న ట్లుగా సమాచారం అందుతోంది. అందులో ఒకటి లేడీ ఓరియంటెడ్ మూవీ ఉందని తెలుస్తోంది. హీరోయిన్ గా మంచి ఆఫర్లు వస్తున్న సమయంలో అనూహ్యంగా ఈమె లేడీ ఓరియంటెడ్ సినిమాను చేయడం విడ్డూరంగా ఉ ందంటూ కొందరు కామెంట్స్ చేస్తూ ఉంటే మరి కొందరు మాత్రం ఆమె తీసుకున్న సాహస నిర్ణయాన్ని అభినందిస్తున్నారు. రాజేష్ దండా నిర్మాణంలో ఒక భారీ లేడీ ఓరియంటెడ్ సినిమా రూపొందుతోంది. అందులో ఈమె హీరోయిన్ గా నటిస్తోంది. ఈ మధ్య కాలంలో హీరోలు ఎక్కువ మంది తమ సినిమాల నిర్మాణ భాగస్వామ్యులుగా ఉంటున్నారు. కొందరు తమ సినిమాలను తామే సమర్పించుకోవడం జరుగుతుంది. ఇప్పుడు సంయుక్త మీనన్ తన పారితోషికంతో పాటు కొంత మొత్తాన్ని సినిమాలో పెట్టి సమర్పకురాలిగా వ్యవహరించబోతుంది. ఇప్పటి వరకు సంయుక్త చాలా సినిమాల్లో హీరోయిన్ గా నటించింది. కానీ మొదటి సారి నిర్మాతగా సినిమాను చేసేందుకు సిద్ధం అయింది. తన నిర్మాణంలో తానే హీరోయిన్ గా నటిస్తున్న కారణంగా కచ్చితంగా సినిమాలో మ్యాటర్ ఉంటు ంది అనే నమ్మకంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. విశ్వసనీయంగా అందు తున్న సమాచారం ప్రకారం రాజేష్ దండా నిర్మాణంలో ప్రస్తుతం సంయుక్త మీనన్ చేస్తున్న లేడీ ఓరియంటెడ్ మూవీ కథ మొదట సమంత వద్దకు వెళ్లిందట.

# గేమ్ ఛేంజర్ యూఎస్ టార్గెట్‌తో సాలిడ్ హైప్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం "గేమ్ ఛేంజర్"పై పెద్దగాఅంచనాలు అయితే లేవు. కానీఇది పూర్తిగా ఒక పొలిటికల్ డ్రామా సినిమా కావడంతో అభిమానుల్లో మా త్రం కొంతవరకు ఆసక్తి నెలకొంది. శంకర్ మార్క్ మేకింగ్, రామ్ చరణ్ నటన క్లిక్కయితే బాక్సాఫీస్ వద్ద మ్యాజిక్ క్రియేట్ అయ్యే అవకాశం ఉంది. ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకోగా, ప్రమోషన్ మరియు బిజినెస్ వివరాలు కూడా ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. తాజాగా "గేమ్ ఛేంజర్" సినిమాకి సంబంధించి యూఎస్ మార్కెట్ లో భారీ టార్గెట్ ను ఫిక్స్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రం యూఎస్ మార్కెట్‌లో 4.5 మిలియన్ డాలర్ల టార్గెట్‌తో థియేట్రికల్ రన్ కి సిద్ధం అవుతుందని సినీ వర్గాల సమాచారం. ఇది రామ్ చరణ్ కెరీర్‌లో సోలోగా హైయెస్ట్ బిజినెస్ అని చెప్పవచ్చు. ఇది కేవలం యూఎస్ మార్కెట్‌లోనే కాకుండా ఇతర దేశాల్లో కూడా భారీగా హైప్ క్రియేట్ అవుతుండటంతో, ఈ సినిమా రిజల్ట్ పై అందరి దృష్టి ఎక్కువైంది. "ఆర్ఆర్ఆర్" వంటి గ్లోబల్ బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ నుంచి సోలోగా వస్తున్న సి నిమా కావడంతో, ఫ్యాన్స్ లో భారీ ఆశలు ఉన్నాయి. అంతే కాకుండా, శంకర్ లాంటి స్టార్ డైరెక్టర్ కూడా ఈ ప్రాజెక్టును పక్కాగా తీసుకొని, తన మార్క్ మేకింగ్‌తో అందరిని ఆకట్టుకోవాలని చూస్తున్నారు.

# మోస్ట్ పాపులర్ హీరోగా విజయ్..



ఆర్మాక్స్ మీడియా సంస్థ సినీస్టార్స్‌కు సంబంధించిన ర్యాంకులను ప్రకటిస్తుంది. హీరో, హీరోయిన్ల క్రేజ్‌ను ఆధారంగా ప్రతినెలా మోస్ట్ పాపులర్ స్టార్స్ పేరిట టాప్ టెన్ జాబితాను విడుదల చేస్తుంది. తాజాగా సెప్టెంబర్ నెలకు సంబంధించి ఆ జాబితాను విడుదల చేసింది. మోస్ట్ పాపులర్ మేల్‌స్టార్స్‌లో విజయ్ మొదటిస్థానంలో నిలవగా, రెబల్‌స్టార్ ప్రభాస్, షారూఖ్‌ఖాన్ 2, 3 స్థానాల్లో నిలిచారు. ఆ తర్వాత అజిత్‌కుమార్, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, మహేష్‌బాబు, అక్షయ్ కుమార్, రామ్‌చరణ్, సల్మాన్‌ఖాన్ ఉన్నారు. మొదటిస్థానంలో నిలిచిన విజయ్ ఇటీవల 'ది గోట్' మూవీతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. మోస్ట్ పాపులర్ ఫీమేల్ స్టార్స్ జాబితాలో సమంత టాప్‌లో నిలిచారు. రెండు, మూడు స్థానాల్లో బాలీవుడ్ భామలు ఆలియాభట్, దీపికా పదు కొణె నిలిచారు. ఆ తర్వాత వరుసగా నయనతార, త్రిష, శ్రద్ధాకపూర్, కాజల్ అగర్వాల్, సాయిపల్లవి, రష్మిక మందన్నా, పదోస్థానంలో గేమ్‌ఛేంజర్ హీరోయిన్ కియారా అద్వానీ నిలిచారు. సమంత ప్రస్తుతం 'సిటాడెల్ హన్నీ బన్నీ' ఇండియన్ వర్షన్‌లో కనిపించారు. ఇటీవల ఈ వెబ్‌సిరీస్ ట్రైలర్ కూడా రిలీజ్ చేశారు.

రెండోస్థానంలో నిలిచిన ఆలియాభట్ ఇటీవలే 'జిగ్రా' మూవీతో ప్రేక్షకులను పలకరించారు. మూడోస్థానంలో నిలిచిన దీపికా పదుకొణే 'కల్కి' సినిమాతో అభిమానులను అలరించిన విషయం తెలిసిందే.

# ఎన్టీఆర్.. 31.. అంతా ఒకేసారి..!



టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్.. ప్రస్తుతం దేవర సక్సెస్ జోష్ లో ఉన్న విషయం తెలిసిందే. కొరటాల శివ తెరకెక్కించిన ఆ సినిమా.. బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధిస్తూ అదరగొడుతోంది. స్టార్టింగ్ లో కాస్త మిక్స్ డ్ రివ్యూస్ వచ్చినప్పటికీ.. వాటితో సంబంధం లేకుండా కలెక్షన్స్ సాధిస్తోంది. నార్త్ లో కూడా అనుకున్న స్థాయికి మంచి రాణిస్తోంది. ఇఅయితే దేవర అయిపోయింది! మరి తారక్.. తన చేతిలో ఉన్న సినిమాలు ఎప్పుడు పూర్తి చేస్తారన్న విషయం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. తన బాలీవుడ్ డెబ్యూ మూవీ వార్-2కు సంబంధించిన షూటింగ్ షెడ్యూల్స్ లో ఇప్పటికే తారక్ పాల్గొన్నారు. అదే సమయంలో కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తో చేయాల్సిన ప్రాజెక్ట్ ను త్వరలో స్టార్ట్ చేయనున్నారని ఇండస్ట్రీలోకి ప్రచారం జరుగుతోంది. ఆగస్టులో ఇలాంటి సినిమాని ఏ హీరో అయినా వదులుకుంటాడా? కానీ ఆ చిత్రం ఇంకా పట్టాలెక్కలేదు. త్వరలో రెగ్యులర్ షూటింగ్ మొదలు కానున్నట్లు తెలుస్తోంది. అయితే 31కు సంబంధించిన ఓ ఆసక్తికరమైన వార్త ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతోంది. ప్రస్తుతం సినీ ఇండస్ట్రీలో సీక్వెల్స్ ట్రెండ్ నడుస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల రిలీజ్ అయిన తారక్ మూవీ దేవరకు కూడా సీక్వెల్ రానుంది. కానీ ప్రశాంత్ నీల్..31 మూవీని సింగిల్ ఫిల్మ్ గా తెరకెక్కించనున్నట్లు తెలుస్తోంది. ఎలాంటి ప్రీక్వెల్ కానీ సీక్వెల్ కానీ ఉండదట. కేజీఎఫ్ చిత్రాన్ని రెండు పార్టులుగా తీశారు. గతేడాది వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ అయిన సలార్ కు కూడా త్వరలో సీక్వెల్ తీయనున్నారు. ఇప్పుడు 31ను మాత్రం యాక్షన్ డ్రామాగా సింగిల్ ఫిల్మ్ తో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. దీంతో సీక్వెల్స్ ట్రెండ్ కు నీల్ చిన్న బ్రేక్ ఇచ్చినట్లే అన్నమాట. ఇప్పుడు ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తారక్ ఫ్యాన్స్.. తెగ ట్రెండ్ చేస్తున్నారు. ఇక 31 మూవీకి సంబంధించి కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వినిపిస్తున్నాయి.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143